# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : గూడూరు జనార్థన్ రెడ్డి

తెలంగాణ | శనివారం, 22 - జూన్ - 2024 | సంపుటి : 16 | సంచిక : 339 | పేజీలు 08 | వెల : 6/-


## రేవంత్ రెడ్డి రైతు పక్షపాతి

### బిఆర్ఎస్ ఎంఎల్ఏ పోచారం శ్రీనివాస్ రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు పక్షపాతి అని, రైతుల కోసం పాటుపడే వ్యక్తి అని బిఆర్ఎస్ ఎంఎల్ఏ పోచారం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. రేవంత్‌రెడ్డి స్వయంగా పోచారం శ్రీనివాస్ రెడ్డి ఇంటికి వెళ్లి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. రేవంత్ సమక్షంలో పోచారం శ్రీనివాస్‌రెడ్డి, ఆయన కుమారుడు భాస్కర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పోచారం మీడియాతో మాట్లా డారు. రేవంత్ రెడ్డి రైతులకు మంచి చేస్తున్నారని ప్రశంసించారు. రేవంత్ చేపడుతున్న రైతు అనుకూల పనులకు గర్విస్తున్నామని, రేవంత్ యువకుడు అని, మరో 20 ఏళ్లు రాష్ట్రాన్ని పాలించే సత్తా ఉందని పోచారం మెచ్చుకున్నారు.

## యథావిధిగా వేలం

- నైనీబ్లాక్ ఉత్పత్తి ప్రారంభించండి
- సింగరేణికి కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి సలహా
- గనుల కేటాయింపుపై ప్రధానితో చర్చిస్తామని హామీ
- 10వ విడత వాణిజ్య బొగ్గుగనుల వేలం ప్రారంభం
- మా గనులు మాకే ఇవ్వాలి : డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క




టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

ఒడిశాలో సింగరేణి కాలరీస్‌కు కేటాయించిన నైనీబ్లాక్ నుంచి వెంటనే ఉత్పత్తి ప్రారంభించాలని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జీ కిషన్‌రెడ్డి చెప్పారు. దీనికోసం ఏవైనా సమస్యలు ఉంటే అక్కడి రాష్ట్ర ప్రభుత్వంతో చర్చించి, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. సింగరేణి ఉత్పత్తిలో 15 శాతం అక్కడి నుంచే లభిస్తుందనీ, తక్షణం ఆ పనులు ప్రారంభించాలన్నారు. కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం నాడిక్కడి ఓ ప్రయివేటు హొటల్‌లో 10వ విడత వాణిజ్య బొగ్గు గనుల వేలంపాటను ఆయన ప్రారంభించారు. 8 రాష్ట్రాల్లోని 67 బొగ్గుగనుల్ని వేలంలో ఉంచారు. వాటిలో తెలంగాణ రాష్ట్రం మంచిర్యాల జిల్లాలోని శ్రావణపల్లి బొగ్గుబ్లాక్ కూడా ఉంది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో కేంద్ర మంత్రి మాట్లాడారు. సింగరేణి కాలరీస్‌ను ఎట్టిపరిస్థితుల్లో ప్రయివేటుపరం కానీయమనీ, ఆ ప్రచారమంతా గత రాష్ట్ర ప్రభుత్వ రాజకీయ కుట్ర అని చెప్పారు. సింగరేణికి కొత్త గనుల కేటాయింపుపై ప్రధాని నరేంద్రమోడీతో చర్చించి, సానుకూల నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. దేశంలో బొగ్గు అవసరాలు గణనీయంగా పెరిగాయనీ, ఆ డిమాండ్, సుప్రీంకోర్టు ఉత్తర్వుల దృష్ట్యా కేంద్ర ప్రభుత్వం పదవ విడత వాణిజ్య బొగ్గు గనుల వేలాన్ని చేపట్టిందని వివరించారు. పదేండ్ల క్రిత రాష్ట్రంలో పారిశ్రామిక వేత్తలు కరెంటు కోసం ఆందోళనలు చేశారనీ, వ్యవసాయరంగం సంక్షోభంలోకి నెట్టబడి ఉన్నదని చెప్పారు. ఇప్పుడు ఆ పరిస్థితుల్లో పూర్తి మార్పు వచ్చిందనీ, ఇదంతా కేంద్రప్రభుత్వం తీసుకొస్తున్న విధాన సంస్కరణల ఫలితంగానే సాధ్యమైందని చెప్పారు. దేశం సంపదను ఐదు లక్షల కోట్ల డాలర్లకు పెంచడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం పనిచేస్తుందనీ, దీనికోసం పారిశ్రామికవేత్తలతో కలిసి పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు.

## కవితకు జ్యూడిషియల్ కస్టడీ పొడిగింపు




టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

బిఆర్ఎస్ ఎంఎల్‌సి కవితకు సిబిఐ ప్రత్యేక కోర్టులో ఎదురు దెబ్బ తగిలింది. లిక్కర్ పాలసీపై సిబిఐ దాఖలు చేసిన కేసులో కవితకు జ్యుడిషియల్ కస్టడీ పొడిగించారు. ఎంఎల్‌సి కవిత జ్యుడిషియల్ కస్టడీ ముగియడంతో ఆమెను వర్చువల్‌గా కోర్టు ముందు అధికారులు హాజరుపరిచారు. జులై 5వరకు కస్టడీ పొడిగిస్తూ సిబిఐ ప్రత్యేక కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో మార్చి 15వ తేదీన హైదరాబాద్‌లో బిఆర్ఎస్ ఎంఎల్‌సి కల్వకుంట్ల కవితను ఇడి అరెస్ట్ చేసింది. అనంతరం ఆమె జ్యుడిషియల్ కస్టడీలోభాగంగా న్యూఢిల్లీలోని తీహార్ జైల్లో ఉన్నారు. బెయిల్ కోసం న్యాయస్థానాల్లో పోరాటం చేస్తున్నారు. ఆ తర్వాత ఇదే కేసులో ఆమెను సిబిఐ సైతం విచారించి అరెస్టు చూపించింది. మరో వైపు ఇదే కేసులో అరెస్టయిన ఢిల్లీ ముఖ్యమంత్రి, ఆప్ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్‌కు రౌస్ అవెన్యూ కోర్టు సాధారణ బెయిల్ మంజూరు చేసింది కానీ ఢిల్లీ హైకోర్టు స్టే ఇచ్చింది. కవిత బెయిల్ కోసం ఆమె తరపు న్యాయవాదులు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. కనీసం మధ్యంతర బెయిల్ కూడా దక్కలేదు. బిఆర్ఎస్ పార్టీ న్యాయ విభాగం కూడా శ్రమిస్తోంది. ఇటీవల కవిత కోర్టులో బెయిల్ పిటిషన్ దాఖలు చేసినప్పటికీ ఆమెకు బెయిల్ లభించలేదు. తనను అక్రమంగా అరెస్టు చేశారని.. ఇది మనీలాండరింగ్ కేసు కాదని, పొలిటికల్ లాండరింగ్ కేసని అప్పట్లో కవిత చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరలయ్యాయి. ఇప్పుడు ఆమె కస్టడీని కూడా కోర్టు పొడిగిస్తూ వస్తోంది. ఈ కేసులో కవితే ప్రధాన నిందితురాలని, ఆమెకు బెయిల్ వస్తే సాక్ష్యులను ప్రభావితం చేసే అవకాశం ఉందని ఇడి వాదిస్తూ చేస్తూ వస్తోంది. కాగా ఈ మేరకు ఛార్జిషీట్ కూడా దాఖలు చేసింది. కాగా ఈ కేసులో 100 కోట్ల ముడుపులు చేతులు మారాయని, అందులో కీలక సూత్రధారి, పాత్రధారి కవితేనంటూ ఇడి, సిబిఐ అధికారులు స్పష్టం చేస్తున్నారు. చార్జిషీట్లలోనూ ఇదే విషయం చెప్పారు. ఢిల్లీ లిక్కర్ స్కాంలో అరెస్టు అయిన వారు సుదీర్ఘ కాలంగా జైల్లో ఉంటున్నారు. ఢిల్లీ డిప్యూటీ సీఎం మనష్ సిసోడియా అరెస్ట్ అయి ఏడాది దాటిపోయింది.

## ఏకకాలంలో రూ.2 లక్షల రుణమాఫీ

- 47 లక్షల మంది రైతులు రూ.31 వేల కోట్లు ఏకకాలంలో రూ.2 లక్షల రుణమాఫీ
- త్వరలో విధివిధానాలతో జీవో
- 2018 డిసెంబర్ 12 నుంచి 2023 డిసెంబర్ 9 వరకు కటాఫ్‌డేట్
- రైతుభరోసాపై భట్టి నేతృత్వంలో మంత్రివర్గ ఉపసంఘం
- జులై 15లోగా ప్రభుత్వానికి నివేదిక
- ప్రభుత్వ నిర్ణయాలు వెల్లడించే బాధ్యతలు మంత్రులు పొంగులేటి, శ్రీధర్‌బాబుకు రాష్ట్ర క్యాబినెట్ నిర్ణయాలు వెల్లడించిన సీఎం రేవంత్ రెడ్డి




టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

తెలంగాణ రైతాంగానికి రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. గతంలో ప్రకటించిన విధంగానే ఏకకాలంలో రూ.2 లక్షల రైతు రుణమాఫీ చేయాలని రాష్ట్ర క్యాబినెట్ నిర్ణయించింది. శుక్రవారం సాయంత్రం హైదరాబాద్‌లోని సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన క్యాబినెట్ భేటీలో రుణమాఫీ, రైతుభరోసాపై కీలక నిర్ణయాలు తీసుకున్నారు. సమావేశానంతరం సహచర మంత్రులతో కలిసి నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రివర్గ నిర్ణయాలను సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు. రుణమాఫీతో రాష్ట్రంలోని 47 లక్షల మంది రైతులకు రూ.31 వేల కోట్ల లబ్ది చేకూరుతుందని పేర్కొన్నారు. రాష్ట్ర రైతాంగానికి ఇచ్చిన మాటకు కట్టుబడి తీసుకున్న ఈ సాహసోపేతమైన నిర్ణయంతో తాము చెప్పిన రైతు రాజ్యం, సంక్షేమ రాజ్యంపై ప్రజలకు భరోసా వస్తుందన్నారు. గత ప్రభుత్వం రుణమాఫీని నాలుగు విడతలుగా చేయడంతో రైతు రుణమాఫీ బ్యాంకుల వడ్డీల కిందికి వెళ్లిందని గుర్తు చేశారు. గత సర్కార్ తీసుకున్న అనాలోచిత నిర్ణయం వ్యవసాయాన్ని సంక్షోభంలోకి నెడుతూ, రైతులను ఆత్మహత్యలవైపు నడిపించిందని విమర్శించారు. అలా కాకుండా తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఎనిమిది నెలల్లోనే మాట నిలబెట్టుకుంటోందని తెలిపారు. రైతుభరోసాపై రకరకాల చర్చలు జరుగుతున్నాయని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. రోడ్లు, కొండలు, గుట్టలకు, రియల్ ఎస్టేట్ భూములకు, ధనికులకు ఆ పథకం ఇస్తున్నారని చర్చ జరుగుతున్నదని చెప్పారు. అందుకే రైతు భరోసాను పారదర్శకంగా అందించేందుకు మంత్రివర్గ ఉపసంఘం నియమించామని చెప్పారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధ్యక్షతన మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సభ్యులుగా క్యాబినెట్ సబ్ కమిటీ నియమించమన్నారు. రైతులందరి అభిప్రాయాలు, సూచనలు స్వీకరించి జులై 15లోగా ప్రభుత్వానికి నివేదిక అందిస్తుందని తెలిపారు. ఆ నివేదికను శాసనసభలో ప్రవేశపెట్టి అందరి సూచనలతో అర్హులైన రైతులకు పారదర్శకంగా రైతుభరోసాను అమలు చేస్తామని స్పష్టం చేశారు. మంత్రివర్గ నిర్ణయాలు, ప్రభుత్వ పరిపాలనపరమైన నిర్ణయాలను వెల్లడించే బాధ్యత మంత్రులు శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి అప్పగించినట్టు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. వారిద్దరిచ్చే సమాచారమే ప్రభుత్వ అధికారిక సమాచారమని స్పష్టం చేశారు. ఏవైనా అపోహలుంటే అవసరమైన సమాచారం వారి నుంచి తీసుకోవాలని సూచించారు. రుణమాఫీపై త్వరలోనే విధివిధానాలతో ప్రభుత్వ ఉత్తర్వులు వెలువడతాయని చెప్పారు. నియమ నిబంధనలన్నింటినీ ఆ జీవోలో పొందుపరుస్తామని వెల్లడించారు.

### సేద్యం దండగ కాదు..పండుగే..

వ్యవసాయమంటే దండగ కాదు పండుగ అనేలా చేయాలనేదే కాంగ్రెస్ విధానమని సీఎం స్పష్టం చేశారు. తమ నాయకులు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే మాటలను శిలాశాసనంగా అమలు చేస్తామని తెలిపారు. 2004లో కరీంనగర్‌లో జరిగిన సభలో తెలంగాణ ఏర్పాటుకు సోనియాగాంధీ మాటిచ్చి, పార్టీ విపత్కర పరిస్థితిని ఎదుర్కొన్నప్పటికీ నిలబెట్టుకున్నదని గుర్తుచేశారు. 2022 మే 6న వరంగల్ రైతు డిక్లరేషన్‌లో రాహుల్ గాంధీ రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని

## అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్‌కు ప్రజా సమస్యలు పట్టవా...?

ప్రజా సమస్యల పరిష్కారం కోసం సమావేశం నిర్వహించే అర్హత ఆయనకు ఉంది

ఎమ్మెల్యేగా ఆయన ఓడిపోయినప్పటికీ ప్రజలకు సేవ చేయాలనే

ఆలోచనలో షబ్బీర్ అలీ ఉన్నారు

మహమ్మద్ అలీ షబ్బీర్ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు హెూదాలో

సమావేశం నిర్వహించారు

4లో..

## ఉత్తర తెలంగాణకు భారీ వర్ష సూచన



2లో..

TIMES OF VARTHA (22-06-24)FF_times of varha main (13-2).qxd 6/22/2024 5:50 AM Page 2



# ధరణి సమస్యలు పరిష్కరించండి

## అర్హులైన రైతులకు ప్రయోజనం చేకూర్చాలి...

## అధికారులకు ఎమ్మెల్యే, కలెక్టర్ దిశానిర్దేశం

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



ధరణి దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను వేగవంతం చేసి, అర్హులైన ప్రతి రైతుకు ప్రయోజనం చేకూరేలా చొరవ చూపాలని బోధన్ నియోజకవర్గ శాసన సభ్యులు సుదర్శన్ రెడ్డి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులకు దిశానిర్దేశం చేశారు. బోధన్ అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలోని ఆయా మండలాలలో ధరణి పెండింగ్ దరఖాస్తులపై శుక్రవారం బోధన్ పట్టణంలోని ఇరిగేషన్ గెస్ట్ హౌస్ లో కలెక్టర్ తో కలిసి ఎమ్మెల్యే సంబంధిత రెవెన్యూ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఒక్కో మండలం వారీగా ఆయా మాడ్యూల్స్ లో పెండింగ్ లో ఉన్న ధరణి దరఖాస్తులపై చర్చించారు. వాటి పరిష్కారానికి చేపట్టాల్సిన చర్యలపై అధికారులకు కలెక్టర్ సూచనలు చేశారు. తహసీల్దార్లు తమ లాగిన్ లో ఏ ఒక్క ధరణి దరఖాస్తు సైతం పెండింగ్ లో ఉండకుండా నాలుగు రోజుల వ్యవధిలోపు అన్నింటిని పరిష్కరించాలని ఆదేశించారు. మ్యుటేషన్, సక్సేషన్, నాలా కన్వర్షన్, ఖాతా మెర్జింగ్, పాస్ పుస్తకాలలో డేటా కరెక్షన్, టీఎం-33 తదితర అంశాలకు సంబంధించిన దరఖాస్తులను తహసీల్దార్లు స్వయంగా క్షేత్రస్థాయికి వెళ్లి పరిశీలించాలని సూచించారు. ఎలాంటి తప్పిదాలకు ఆస్కారం లేకుండా వాస్తవ పరిస్థితులతో కూడిన నివేదికను నిబంధనలకు అనుగుణంగా రూపొందించి ఆర్డీఓ లాగిన్ కు ఫార్వార్డ్ చేయాలని తెలిపారు. దరఖాస్తుల సత్వర పరిశీలన కోసం అవసరమైతే అదనపు బృందాలను ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. ధరణి దరఖాస్తుల పరిష్కారానికి సంబంధించిన ప్రగతి గురించి రోజువారీగా నిశిత పరిశీలన జరపాలని బోధన్ ఆర్డీఓను ఆదేశించారు. ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, రైతులకు బ్యాంకుల నుండి పంట రుణాలు పొందడంతో పాటు భూమి హక్కులు, ఇతరాత్ర అనేక అవసరాలకు పట్టా పాస్ పుస్తకాలు ఆవశ్యకంగా మారాయని గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో ధరణి ద్వారా దరఖాస్తులు చేసుకున్న రైతుల అర్జీలను వెంటవెంటనే పరిశీలిస్తూ అర్హులైన వారికి ప్రయోజనం చేకూరేలా చొరవ చూపాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. అప్పుడే అటు ప్రభుత్వానికి, ఇటు అధికారులకు మంచి పేరు వస్తుందన్నారు. బోధన్ నియోజకవర్గం పరిధిలో 10,013 దరఖాస్తులు రాగా, ఇప్పటికే 8592 దరఖాస్తులు పరిష్కరించారని తెలిపారు. పెండింగ్ లో ఉన్న మిగతా 1421 దరఖాస్తులను సైతం వేగవంతంగా పరిష్కరించాలని అధికారులకు సూచించారు. బోధన్ నియోజకవర్గం పరిధిలో అర్హత కలిగిన ఏ ఒక్క రైతు కూడా ఇబ్బంది పడకూడదనే ఉద్దేశ్యంతోనే దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను వేగవంతం చేయించేందుకు కలెక్టర్ ను ఆహ్వానించి రెవెన్యూ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు. అన్ని మాడ్యూల్స్ లో దాఖలైన ధరణి దరఖాస్తులను నాలుగైదు రోజుల్లోపు క్లియర్ చేయాలని అధికారులకు గడువు విధించారు. సమీక్షలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, బోధన్ ఆర్డీఓ రాజేశ్వర్, ఆయా మండలాల తహసీల్దార్లు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, సర్వేయర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## నసురుల్లాబాద్, సంగం, అంకోల్ గ్రామాలలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలు




టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం నసురేళ్లబాద్ మండలంలోని సంగం,అంకోల్, నసురేళ్లబాద్ గ్రామంలో నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం ను శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నెహ్రూ యువ కేంద్రం ప్రతినిధి సునీల్ రాథోడ్ మాట్లాడుతూ సంగం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో చిన్న పిల్లలకు కూడా యోగ ఆసనాలు వేయించము. అలాగే అంకోల్ తండాలో ప్రభుత్వ పాఠశాలో ని విద్యార్థులు యోగ ఆకారంలో కూర్చొని యోగ ఆసనాలు వేశారు , అలాగే నసురేళ్లబాద్ లోని శ్రీ వెంకట్ సాయి స్కూల్ లోని విద్యార్థులకు యోగ చేయించారు. రోజు అన్ని పాఠశాలలో ప్రతి రోజు ఒక యోగా ఆసనం వేయిస్తాము అన్నారు. యోగ ఒక్కటే మన భారత దేశంలో పుట్టింది 2015 నుంచి ప్రపంచ వ్యాప్తంగా నిర్వహించుకోవడం జరుగుతుంది .నేటి రోజుల్లో ఉన్నటువంటి యువతకు యోగ తప్పనిసరి ఎందుకంటే వయస్సు తో సంబంధం లేకుండా హార్ట్ టాక్ ,బి.పి ,షుగర్ వస్తుంది అలాగే చిన్న చిన్న విషయాలకె పిల్లలు ఆత్మహత్య చేసుకుంటున్నారు మనిషిక ఉత్తిడికి లోనవుతున్నారు కాబట్టి ప్రతి ఒక్కరు యోగ చేసుకోవాలి అన్నారు.ఈ కార్యక్రమంలో సంగం అంగన్వాడీ టీచర్ లలిత,అంకోల్ తండా ప్రధానోపాధ్యాయులు బలరాజ్, వెంకట్ సాయి స్కూల్ ప్రిన్సిపల్ శివ, పాల్గొన్నారు.

## తూము మరమ్మతులకు నిధులు కేటాయించండి



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ మండలం ఊట్ పల్లి గ్రామ ఊర చెరువు అలుగు తూము మరమ్మత్తులు చేపట్టాలని శుక్రవారం మాజీ మంత్రి బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి కి గ్రామ కాంగ్రెస్ నాయకులు విన్నవించారు.వర్షాకాలం దృష్ట్యా రైతులకు ఇబ్బంది కలగకుండా ఉండడం కోసం నీటిపారుదల శాఖ అధికారులతో మరమ్మత్తులు చేపట్టాలని ఆదేశించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు,రైతులు, గ్రామస్థులు ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలిపారు.

## ఫిట్నెస్ లేని బస్సులను సీజ్ చేయాలి

### ఆర్టీవో ఉమామహేశ్వర్ రావ్ కు పిడిఎస్యు వినతి




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాల, కళాశాలలకు సంబంధించిన ఫిట్నెస్ లేని బస్సులను సీజ్ చేయాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఆర్టీవోకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ కర్క గణేష్ మాట్లాడుతూ.. ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాల కళాశాలలకు చెందిన అన్ని బస్సులను ఫిట్నెస్ పరీక్షించాలని డిమాండ్ చేశారు. కేవలం ఒకట్రెండు బస్సులను మాత్రమే యాజమన్యాలు ఫిట్నెస్ పంపి మిగిలిన వాటన్నింటినీ ఫిట్నెస్ పంపడం లేదని తెలియజేశారు. ఎక్సపీరియన్స్, లైసెన్సు, ఎటువంటి మత్తు, మాదకద్రవ్యాలు, పాన్పరక్ లు లాంటి అలవాట్లు లేని వారిని మాత్రమే డ్రైవర్లుగా నియమించాలని డిమాండ్ చేశారు. అజాగ్రతగా, అతివేగంగా డ్రైవింగ్ చేయకుండా చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థులను బస్సులో కుక్కకుండ విద్యార్థికి ఒక సీటు చొప్పున ఉండాలని డిమాండ్ చేశారు. రెండు నెలలకు ఒకసారి ఫిట్నెస్ పరీక్ష చేయాలని డిమాండ్ చేశారు. యాజమాన్యాలు, ఆర్టీవో అధికారులు డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి బి. చందూ, జిల్లా నాయకులు మహిపాల్, నసీర్, శివరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ, బీఆర్ఎస్ ఒప్పందంతోనే కాంగ్రెస్ ఓటమి



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బీజేపీ,బీఆర్ఎస్ పార్టీల ఒప్పందంతోనే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఓటమికి గురైందని కాంగ్రెస్ పార్టీ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి అన్నారు.శుక్రవారం బోధన్ పట్టణంలోని నీటి పారుదల శాఖ అతిథి గృహంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్ తో కలిసి మానాల మెహన్ రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడారు.ఓటుకు నోటు పంచి,మత రాజకీయాలు చేసి గెలిచింది మీ పార్టీ కాదా అని ఎంపీ అరవింద్ ను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. ఎంపీగా నిజామాబాద్ జిల్లా కు చేసింది ఏమిటి అని ప్రశ్నించారు.అభివృద్ధి చేసింది ఉంటే చర్చించడానికి కాంగ్రెస్ నాయకులు సిద్ధంగా ఉన్నారని,నువ్వు సిద్ధమా అని ఎంపీ అరవింద్ కు సవాల్ విసిరారు. కాంగ్రెస్ పార్టీకి అన్ని మతాల ఓటర్లు ఆధారించారని,కేవలం ముస్లింలు మాత్రమే కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేశారనడం మూర[illegible]త్వమన్నారు.హిందువులు ఓట్లు వేశారానడానికి నిదర్శనం పార్లమెంట్ ఎన్నికల్లో వచ్చిన ఓట్ల శాతం అని అన్నారు.ఇకనైనా ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి లపై విమర్శలు మానుకోవాలని హితవు పలికారు.ఈ సమావేశంలో పీసీసీ డెలిగేట్ గంగాశంకర్,పట్టణ అధ్యక్షులు పాషా, మున్సిపల్ కౌన్సిలర్ తూము శరత్ రెడ్డి ఉన్నారు.

## కామన్ ఫీజ్ విధానం తీసుకురావాలి

### ఫీజుల నియంత్రణలో ప్రభుత్వ నిర్లక్ష్యం వహిస్తుంది...

### స్కాలర్షిప్, రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలి...

### రాష్ట్ర అధ్యక్షులు జవారే రాహుల్..

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్




ఫీజుల నియంత్రణలో ప్రభుత్వ నిర్లక్ష్యం స్పష్టంగా కనబడుతుందని ఏ.ఐ.ఎస్.బి. రాష్ట్ర అధ్యక్షులు జవారే రాహుల్ ఆరోపించారు. పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ ను వెంటనే విడుదల చేయాలని, ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలలో అధిక ఫీజుల నియంత్రణ చేయాలని, కామన్ ఫీజ్ విధానం తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు. ఆల్ ఇండియా స్టూడెంట్ బ్లాక్ ఆధ్వర్యంలో శుక్రవారం బోధన్ పట్టణంలోని చైతన్య ఒకేషనల్ జూనియర్ కళాశాలలో ఏ.ఐ.ఎస్.బి నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు నాగరాజు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏ.ఐ.ఎస్.బి. తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు జవారే రాహుల్ విచ్చేసి మాట్లాడారు. నూతన విద్యాసంవత్సరం ప్రారంభమైన విద్యార్థుల సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. దాదాపు గత మూడు సంవత్సరాల నుండి విద్యార్థుల ఫీజు రియాంబర్స్మెంట్, స్కాలర్షిప్ లు పెండింగ్ లో ఉన్నాయని, దీంతో పేద,మధ్య తరగతి విద్యార్థులు అనేక ఇబ్బందులతో విద్యకు దూరమయ్యే పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. సాంఘిక సంక్షేమ వసతి గృహాలు చాలా చోట్ల అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయని, దీనివల్ల సౌకర్యాలు కరువై విద్యార్థులు ఇబ్బందులను ఎదుర్కోంటున్నారన్నారు. తక్షణమే సంక్షేమ హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్య హక్కు చట్టం ప్రకారం ప్రైవేట్ పాఠశాలలో ఎలాంటి డొనేషన్ ఫీజు వసూలు చేయొద్దన్నారు. పాఠ్యపుస్తకాలు, బెల్టు, షూ విక్రయాలు చేపట్టకూడదని ప్రభుత్వం హెచ్చరించిన ఏ పాఠశాల యజమాన్యం పట్టించుకోకపోవడం పట్ల మండిపడ్డారు. ప్రైవేటు స్కూల్ బస్సులు ఫిట్నెస్ లేకుండా నడుస్తున్న ఆర్టీవో అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదని, ఇకనైనా ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో డివిజన్ అధ్యక్షులు రాజన్న, జిల్లా నాయకులు గంగా సింగ్, రాజన్న, శ్రీనివాస్, మహేందర్ పాల్గొన్నారు.

## మంగల్ పహాడ్ లో యువకుని అదృశ్యం....

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



ఎడపల్లి మండలంలోని మంగల్ పహాడ్ గ్రామానికి చెందిన ఓయువకుడు ఈ నెల 17నుండి కనబడడం లేదని యువకుని తల్లి ఫిర్యాదు చేసినట్లు ఎస్ఐ వంశీకృష్ణ రెడ్డి తెలిపారు.వివరాలు ఇలా ఉన్నాయి.. ఎడపల్లి మండలంలోని మంగల్ పహాడ్ గ్రామానికి చెందిన చిత్తరి సంతోష్ (25) అనే యువకుడు వృత్తి రీత్యా డ్రైవర్, ఈనెల17న కిరాయికి వెళుతున్నట్లు తల్లితో చెప్పి వెళ్ళాడని తిరిగి రాకపోవడంతో రెండు రోజుల అనంతరం బంధువుల ఇళ్లలో వాకబు చేసినా వివరాలు లభించకపోవడంతో యువకుని తల్లి చిత్తారి పోసాని శుక్రవారం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగిందని ఎస్ఐ తెలిపారు.యువకుని తల్లి చిత్తారి పోసాని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వంశీకృష్ణ రెడ్డి పేర్కొన్నారు.

## బీజేవైఎం ఆధ్వర్యంలో ఉచిత రక్తదాన శిబిరం

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ ఏరియా హాస్పిటల్ లో గల బ్లడ్ బ్యాంకులో రక్త నిల్వలు తగ్గినయని కోపరేటర్ రఘు పంతులు ద్వారా తెలిసిన వెంటనే శుక్రవారం బీజేవైఎం ఆధ్వర్యంలో 20 మందితో కలిసి రక్తదాన శిబిరం నిర్వహించడం జరిగింది. ఉచితంగా రక్తదానం చేసిన యువకులకు అభినందనలు తెలియజేసి, ప్రశంస పత్రాన్ని అందజేశారు ఈ కార్యక్రమంలో బిజెపి .నాయకులు ముత్యాల సాయిబాబా, మల్లెల శ్రీకాంత్, రాజాసింగ్, కొమ్ము ధనుంజయ్, పూసల వినోద్, విశాల్ ,గొడ్డంల రాజు, అజయ్, వినేస్, జీవన్, నట్రాజ్, తదితరులు, పాల్గొన్నారు.

## ఉత్తర తెలంగాణకు భారీ వర్ష సూచన



హైదరాబాద్: ఉపరితల ఆ వర్తనం విదర్భ దాని పరిసర ప్రాంతాల్లో స ముద్ర మట్టానికి 3.1 నుంచి 4.5కి.మీ. మ ధ్య ఏర్పడింది. కిందిస్థాయిలో గాలులు పశ్చి మ, నైరుతి దిశల నుంచి తెలంగాణ రాష్ట్రం వైపునకు వీస్తున్నాయి. వీటి ప్రభావంతో రా గల 24గంటల్లో ఉత్తర తెలంగాణలోని పలు జిల్లాల్లో ఒక మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వా తావరణ కేంద్రం వెల్లడిచింది. కొన్నిచోట్ల ఉ రుములు, మెరుపులు గంటకు 40 కిలో మీ టర్ల వేగంతో కూడిన ఈదురుగాలులతో భా రీ వర్షం కురిసే అవకాశం ఉన్నట్టు తెలిపిం ది. అదిలాబాద్, కొమరంభీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, జిల్లాలలకు ఎల్లో అలర్ట్ ప్రక టించింది. ఉత్తర తెలంగాణతో పాటు సెంట్ర ల్ తెలంగాణ, దక్షిణ తెలంగాణలోని పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉన్నట్టు తెలిపింది. ఈ నెల 27వరకూ రాష్ట్రంలో తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్టు వాతావరణ కేంంద్ర వెల్లడించింది. శుక్రవారం గ్రేటర్ హైదరాబాద్తోపాటు పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి అక్కడక్కడ భారీ వర్షాలు కురిశాయి.

## నీట్ పేపర్ లీకేజీ బాధ్యులను గుర్తించి కేంద్రం చర్యలు తీసుకోవాలి

### బీసీ విద్యార్థి సంఘం డిమాండ్




టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:

నీట్ లీకేజ్ పేపర్ బాధ్యులను గుర్తించి వారిపై శాఖాపరమైన కఠిన చర్యలు కేంద్ర ప్రభుత్వం వెంటనే తీసుకోవాలని బీసీ విద్యార్థి సంఘం నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రంలోని ఆర్ అండ్ బి అతిథి గృహం ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీసీ విద్యార్థి సంఘం బాన్సువాడ డివిజన్ అధ్యక్షులు విజయకుమార్ మాట్లాడారు. సమాజం లో నేడు విద్యా రంగ వ్యవస్థ అస్తవస్థంగా మరిందీ. నేడు దేశ వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారినా నీట్ ప్రశ్నపత్రం లీకేజీ విద్యార్థుల పాలిట శాపంగా మారింది.దేశవాప్తంగా ఉన్న విద్యార్థులకి అన్యాయం జరుగుతూంది దీనికి కారణం అయినటువంటి వారిపై కేంద్రం చట్ట పరమిన చర్యలు తీసుకోవాలి విద్యార్థులకు మరల పరీక్షని నూతనంగా నిర్వహించాలి అని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలకు చెందిన విద్యార్థ ప్రభుత్వ కళాశాలలో చదివినవిద్యార్థులు అలాంటి సంఘటనలు వల్లన అన్యాయం జరుగుతుంది. ఈ చర్యకు కేంద్రం భాద్యత వహించి విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రాఘవ, నాయకులు నరేష్, సాయి, రాహుల్, సాయితేజ, విట్టల్,లోకేష్, శైలేష్, అశోక్, తదితరులు, పాల్గొనారు.

## శారీరక మానసిక దృఢత్వానికి యోగ ఆసనాలు అవసరం

### నగర మేయర్ దండు నీతూ కిరణ్




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

మానసిక, శారీరిక దృఢత్వానికి యోగాసనాలు ఎంతో దోహదపడతాయని నిజామాబాద్ నగర మేయర్ దండు నీతూ కిరణ్ అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవ సందర్భంగా నగరంలోని బై పాస్ రోడ్డు లోగల డి ఆర్ సి కేంద్రంలో దివ్యాంగుల విద్యార్థులతో కలిసి యోగా చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నిత్యం యోగా ఆసనాలు చేయటం వల్ల మన మనసును శరీరాన్ని అదుపులో ఉంచుకోవడానికి ఉపయోగపడుతుందని గుర్తు చేశారు. యోగా అనేది మన వారసత్వ సంపద అని పూర్వం మునులు, ఋషులు యోగాసానాలతో దీర్ఘ ఆయుష్షు పొందేవారని గుర్తు చేశారు. యోగా మన జీవితంలో భాగంగా చేసుకోవటం ద్వారా ప్రశాంతతను పొందుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ అధికారిని రసూల్ బి, స్నేహ సొసైటీ కార్యదర్శి డాక్టర్ సూర్య సిద్దయ్య, ప్రిన్సిపల్ ఎస్. జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS

టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక

శనివారం,
22-06-2023



# జీవితంలో ఎదురయ్యే అన్ని సమస్యల పరిష్కారానికి యోగా ఒక్కటే

## జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ తుకారం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ





మానవ జీవితంలో ఎదురయ్యే ప్రతి సమస్య పరిష్కారానికి యోగ సాధన ద్వారానే సాధ్యమవుతుందని నిజామాబాద్ జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ తుకారం రాథోడ్ అన్నారు. నిత్య జీవితంలో మనుషులు ఎదుర్కొనే ప్రతి మానసిక శారీరక సమస్యలకు పరిష్కారము కేవలం యోగా మాత్రమేనని అందుకే ప్రతి వ్యక్తి యోగాను తన నిత్య జీవితంలో భాగంగా మార్చుకోవాలని ఆ దిశగా ఈ యోగా దినోత్సవం రోజు నుంచే ప్రయత్నాన్ని ప్రారంభించాలని తెలిపారు. అంతర్జాతీయ యోగా దినోత్సవ సందర్భంగా నెహ్రూ యువ కేంద్ర, ఆయుష్ విభాగం సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ యోగా దినోత్సవ ప్రత్యేక కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లాలో యోగా గురువులు, ఔత్సాహికులు ఎంతోమంది ఉన్నారని వారందరి కృషి ఫలితంగానే జిల్లాలో చిన్న పిల్లల నుంచి మొదలుకొని పెద్దవాళ్ల వరకు అందరూ యోగాలో విషయం ప్రతిభను కనబరుస్తున్నారని వారందరి కృషి నిజంగా అభినందనీయమని తెలిపారు. నగరంలోని బస్వా గార్డెన్ లో నిర్వహించిన అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమంలో ప్రముఖ యోగా గురువు యోగా రామచందర్ ఆధ్వర్యంలో కార్యక్రమంలో పాల్గొన్న సాధకులు యోగ అభ్యాసం చేశారు. అనంతరం యువతి యువకులు, పలు పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించిన యోగ ఆసనాలు ఆహుతులను ఎంతో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఎన్వైకే కోఆర్డినేటర్ శైలి బెల్లాల్, ఆయుష్ అధికారి డాక్టర్ రమణ మోహన్, డాక్టర్ తిరుపతి,ఆకాశవాణి అధికారి మోహన్ దాస్,నెహ్రూ యువ కేంద్ర,ఆయుష్ సిబ్బంది,యోగా గురువులు తదితరులు పాల్గొన్నారు.

# అబ్బురపరిచిన కాకతీయ విద్యార్థుల యోగాసనాలు



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని నిర్వహించిన యోగ డే సందర్భంగా కాకతీయ విద్యాసంస్థల విద్యార్థులు యోగాసనాలతో అబ్బురపరిచారు.అధికారికంగా నిర్వహించిన యోగా డే ను పురస్కరించుకొని నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని వినాయక్ నగర్లో గల బసవ గార్డెన్ లో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా కాకతీయ విద్యా సంస్థలు,కాకతీయ ఒలంపియాడ్ కు సంబంధించిన విద్యార్థులు వివిధ ఆసనాలను ప్రదర్శించి వీక్షకులను ఆకట్టుకున్నారు. శరీరాన్ని తాడుల మలుచుతూ చేసిన యోగ ఆసనాలు వీక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా అతిథులు వారిని ప్రత్యేకంగా అభినందించారు.

# బీడీ రంగ పరిశ్రమను కాపాడాలి

## కాంగ్రెస్ ప్రభుత్వం జీవన భృతి రూ.4వేలు వెంటనే ఇవ్వాలి

## ఐఎఫ్టియు ఆల్ ఇండియా కమిటీ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

బీడీ రంగ పరిశ్రమను కాపాడాలని, దేశంలో ఉన్న కోటిన్నర కార్మికుల ఉపాధి దెబ్బతినకుండా చూడాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను టి. శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నగరంలోని ఎన్ఆర్భవన్లో తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ సమావేశం అనంతరం పాత్రికేయుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఐఎఫ్టియు ఆల్ ఇండియా కమిటీ ప్రధాన కార్యదర్శి టి. శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ మోడీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోట్లతో కార్మికుల మెడకు ఉరితాడు బిగించిందని ఆయన అన్నారు. పొగ తాగితే ఆరోగ్యం దెబ్బతింటుందని చెబుతూ మరో దిక్కు సిగరెట్ కంపెనీలకు అండగా ఉండటం విచారకరమని ఆయన అన్నారు. స్వదేశీ కుటీర బీడీ పరిశ్రమలో కోట్లాదిమంది పనిచేస్తుంటే వారికి ప్రత్యామ్నాయం చూయించకుండా బీడీ పరిశ్రమను దెబ్బతీసే విధానాలు నరేంద్ర మోడీ ప్రభుత్వం చేపట్టడం విచారకరమని ఆయన అన్నారు. బీడీ పరిశ్రమ సంక్షోభంలో ఉందని అందుకే బీడీ కార్మికులకు గత ప్రభుత్వం జీవన భృతి ఇచ్చిందని, కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో అధికారంలోకి వస్తే ఒక్కొక్కరికి జీవన అభివృద్ధి 4000 ఇస్తామని హామీ ఇచ్చిందని, ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని ఆయన కోరారు. దేశ సంపదను నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్పోరేట్ కంపెనీలకు ఆదాని, అంబానీ చేతుల్లో పెట్టి ప్రజలను బజారు కీడ్చుతుందని ఆయన అన్నారు. కేంద్రం కనీస వేతనం రూ.26వేలు ఉండాలని అంటూనే మరో దిక్కు అతి తక్కువ వేతనాలతో కార్మికుల పొట్ట కొడుతుందని ఆయన తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం వీడియో కార్మికులకు కనీస వేతన జీవోను ఇవ్వాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోట్లను తెలంగాణలో అమలు చేయడం సాధ్యం కాదని అసెంబ్లీ తీర్మానం చేయాలని ఆయన రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఐఎఫ్టియు రాష్ట్ర కమిటీ కార్మిక సమస్యలపై జూన్ 20 నుంచి 25 వరకు ఆందోళన కార్యక్రమానికి పిలిపించిందని, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కార్మిక లోకానికి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ భువనేశ్వర్ మాట్లాడుతూ బీడీ కార్మికుల వేతనాలు పెరిగాయని ఆ పక్కయన తెలిపారు. బీడీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం జూలై నెలలో ఆందోళన కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో గౌరవ అధ్యక్షులు డి. భూమన్న, వర్కింగ్ ప్రెసిడెంట్ హరిత, ప్రధాన కార్యదర్శి సూర్య శివాజీ,రాష్ట్ర నాయకులు ఆకుల రాములు, జేపీ గంగాధర్, శివకుమార్, ఐ ఎఫ్ టి నాయకులు రాజు తదితరులు పాల్గొన్నారు.

# నీట్ విద్యార్థులకు న్యాయం చెయ్యలేని కేంద్ర ప్రభుత్వం రాజీనామా చేయాలి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




నీటి విద్యార్థులకు న్యాయం చేయలేని కేంద్ర ప్రభుత్వం రాజీనామా చేయాలి లేదా ఆ సమస్యను పరిష్కరించాలని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర కేంద్రంలోని ఉస్మానియా యూనివర్సిటీ కేంద్రంగా విద్యార్థి యువజన సంఘాలుగా ప్రెస్ మీట్ నిర్వహించారు. వివిధ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఏఐపిఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాట్లాడుతూ నీట్ లో జరిగిన స్కాం బయటపడి ఇన్ని రోజులు గడుస్తున్నా ప్రధానమంత్రి కనీసం మాట్లాడకుండా కాలయాపన చేస్తున్నారని, కేంద్ర విద్యా శాఖ మంత్రి నీట్ లో అవకతవకలు జరగలేదు అనడం హాస్యాస్పందమని అన్నారు. కొన్ని ప్రాంతాలలో నీట్ ఒర్జినల్ పేపర్లు సగం కాళీ దర్శనమిచ్చాయని, ప్రభుత్వ యంత్రాంగం ఏం చేస్తుందని ప్రశ్నించారు. ప్రభుత్వం గాఢ నిద్రలో ఉన్నట్టు వ్యవహరించడం సిగ్గుచేటని నీట్ విద్యార్థులకు న్యాయం చేయలేని ప్రభుత్వం రాజీనామా చేయాలి లేదా వెంటనే సమస్యను పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో అన్ని విద్యార్థి యువజన సంఘాలుగా కేంద్ర మంత్రుల ఇల్లు ముట్టడి చేస్తామని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ బల్మూరు వెంకట్, ఏఐఎస్ఎఫ్ నాయకులు సత్య, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు మూర్తి పాల్గొన్నారు.

# అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం ఎడపల్లి మండలం ఆయా పాఠశాలల్లో విద్యార్థులకు యోగా యొక్క ప్రయోజనాలు,అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈమేరకు పలు పాఠశాలల్లోని ఉపాధ్యాయులు,యోగా శిక్షకులు విద్యార్థులకు యోగా వల్ల కలిగే ప్రయోజనాలు, సూర్య నమస్కారాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు, శిక్షకులు మాట్లాడుతూ... యోగాసానాలు అద్భుతమైన శక్తులను వెలికితీసేందుకు దోహదం చేస్తాయన్నారు. పతంజలి మహర్షి యోగాను ఎనిమిది భాగాలుగా విభజించారని వీటిలో మొదటిది ధ్యాన సాధనలో బాహ్యంగా సహాయపడితే, చివరి మూడు అంతర్గత శక్తులను వెలికితీయటానికి ఉపయోగపడతాయన్నారు.అహింస సత్యం, బ్రహ్మచర్యం,దొంగతనానికి పాల్పడకపోవడం,కోరికలను అదుపులో ఉంచుకోవడం వంటి ఐదు అంశాలను పాటించినప్పుడే యోగ సాధకుడు ముందుకు అడుగు వేయాలన్నారు. యోగా సాధన దేహంతోనే చేయవలసి ఉంటుంది కాబట్టి శరీరం రోగగ్రస్తం కాకుండా ఆరోగ్యంగా దృఢంగా ఉండాలన్నారు. ప్రకృతిలో ఎలాంటి మార్పులు వచ్చినా తట్టుకునే శక్తి కలిగి ఉండి వాంఛలు అదుపులో ఉండాలన్నారు. ప్రతి వ్యక్తి మానసికంగా, శారీరకంగా మంచి ఫలితాలను పొందాలంటే పరిశుభ్రత, సంతృప్తి, సంయమనం, ధర్మశాస్త్రాల అధ్యయనం, ప్రతి చర్యను భగవత్ అర్పితం చేయడం వంటి ఐదు నియమాలను పాటించాలని సూచించారు. యోగా సాధనతో ఆరోగ్యవంతమైన జీవితాన్ని సాధించుకోవచ్చని, ప్రాణాయామం ద్వారా ఆరోగ్య జీవన ప్రయాణానికి సోపానమని, ధ్యానం మానసిక దారుఢ్యానికి ప్రాణమని, ఆరోగ్య సమాజం యోగా ద్వారానే సాధ్యమని తెలిపారు. ప్రతి ఒక్కరు మానసిక ఒత్తిడుల నుండి తప్పించు కోవాలంటే ధ్యానం ఒక్కటే మార్గమని,యోగా చేయాలి రోగాలను తరమాలని పేర్కొన్నారు.సూర్య నమస్కారాలతో శరీరంలోని 638 కండరాలకు శక్తి వస్తుందని తెలిపారు. విద్యార్థులు వేసిన యోగాసనాలు పలువురిని ఆకట్టుకున్నాయి. అనంతరం పలువురు యోగా శిక్షకులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యాని విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళా శక్తి అమలుకు సమగ్ర కార్యాచరణ ప్రణాళిక

## కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు



టైమ్స్ అఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

మహిళలను ఆర్థికంగా మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన మహిళాశక్తి కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతంగా అమలు చేసి ప్రభుత్వ సంకల్పానికి అనుగుణంగా లక్ష్యాన్ని సాధించేందుకు వీలుగా సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులకు సూచించారు. శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లోని తన చాంబర్ లో వివిధ శాఖల అధికారులతో కలెక్టర్ సమావేశమై మహిళా శక్తి కార్యక్రమం అమలు సన్నద్ధతపై చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మహిళా ఉన్నతి-తెలంగాణ ప్రగతి లక్ష్యంతో వచ్చే ఐదేండ్లలో మహిళలను బలోపేతం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం మహిళాశక్తి ద్వారా 14 రకాల కార్యక్రమాలు చేపడుతున్నదని అన్నారు. అందులో భాగంగా పాఠశాల విద్యార్థులకు ఏకరూప దుస్తులు కుట్టుపనిని వారికే అప్పగించిందని అన్నారు. మహిళా శక్తి క్రింద మైక్రో ఎంట్రప్రెన్యూర్స్, కుట్టు కేంద్రాలు, పాడి పశువులు, బ్యాక్ యార్డ్ పౌల్ట్రీ, పౌల్ట్రీ మథర్ యూనిట్స్, సంచార మత్స్య విక్రయ ఔట్ లెట్లు, మిల్క్ పార్లర్స్, మీసేవ, ఈవెంట్ మేనేజిమెంట్, మహిళా క్యాంటీన్లు, ప్లాస్టిక్ వేస్ట్ మేనేజిమెంట్ యూనిట్, ఫుడ్ ప్రాసెస్సింగ్ యూనిట్స్, కస్టం హైరింగ్ కేంద్రాలు వంటి 14 రకాల కార్యకలాపాలు చేపట్టుటకు మండలాల వారీగా కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు. ఇట్టి కార్యాచరణ ప్రకారం వివిధ మండలాలలో గల మహిళా సమాఖ్య లోని స్వయం సహాయక సంఘాల ద్వారా వివిధ యూనిట్లు నెలకొల్పడమే లక్ష్యంగా ఇప్పటి నుండే కార్యాచరణకు శ్రీకారం చుట్టాలని సూచించారు. ఆర్థిక సంవత్సరంలో ఇప్పటికే మూడు మాసాలు గడిచినందున, యూనిట్ల గ్రౌండింగ్ కు సత్వర చర్యలు తీసుకొని బ్యాంకర్లతో సమన్వయం చేసుకుంటూ యూనిట్లు గ్రౌండ్ చేయాలని అన్నారు. రాష్ట్ర స్థాయిలో ఏర్పాటు చేస్తున్న శిక్షణ తరగతులకు ఔత్సాహికులైన క్రియాశీలక మహిళా సంఘాల సభ్యులను ఎంపిక చేయాలని అన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అంకిత్, నగర పాలక సంస్థ కమిషనర్ మకరందు డీఆర్డిఓ సాయగౌడ్, జిల్లా వ్యవసాయ అధికారి వాజిద్ హుస్సేన్, పశు సంవర్ధక శాఖ అధికారి జగన్నాథ చారి, మెప్మా పీ.డీ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# రైతాంగ సమస్యలు పరిష్కరించాలని కలెక్టరేట్ ముందు ధర్నా

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

రైతాంగ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఏఐకేఎంఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్ ఏ ఓ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షులు వేల్పూర్ భూమయ్య మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ ప్రారంభమై 20 రోజులు గడుస్తున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం రైతాంగం పట్ల ఎలాంటి సానుకూల చర్యలు తీసుకున్న దాఖలాలు కనిపించడం లేదు ముఖ్యంగా రైతులకు సరిపడా అన్ని రకాల విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, వ్యవసాయ పరికరాలు, రుణాలను అందించాలని, నకిలీ విత్తనాలను అరికట్టాలని వేల్పూర్ భూమయ్య అన్నారు. జిల్లాలో ఎన్ని ఎకరాలలో ఏ ఏ పంటలు వేయాలో వాటి వివరాలు తెలిపి గ్రామ సభలు నిర్వహించాలి. రైతులను చైతన్యపరిచి, వారిని అటువైపు మళ్ళించడానికి అధికార యంత్రాంగం సమాయత్తం చేయాలన్నారు. ఇటీవలే కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన పంటలకు మద్దతు ధరలు రైతులను ఆదుకొని వారికి మద్దతుగా ఉన్నట్టు లేదని, నాయకులు దేశంలో 100 పైగా పంటలు పండిస్తే కేవలం కేంద్ర ప్రభుత్వం 14 రకాల పంటలకు మాత్రమే ఎంఎస్పీ మద్దతు ధరలు ప్రకటించి చేతులు దులుపుకుందని ఆవేదన వ్యక్తం చేశారు. పెట్టుబడులకు అదనంగా 50% కలిపి ఇస్తున్నట్లు రైతులను మోసం చేసిందని, వరికి కేవలం 117 రూపాయలు మాత్రమే పెంచిందని, మిగతా పంటలకు ఈ విధంగానే ఉందన్నారు. దేశవ్యాప్తంగా డాక్టర్ స్వామినాథన్ సూచన మేరకు %జ%2 ం 50 శాతం పెట్టుబడిపై అదనంగా 50% కలిపి ధరలు ఇవ్వాలని రైతాంగ ఉద్యమం డిమాండ్ చేశారు. దానిని పార్లమెంట్లో చట్టబద్ధత చేయమని కోరిందని, రైతాంగాన్ని రుణ విముక్తి చేయాలని అడిగిందని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇలాంటి రైతాంగ సమస్యలను పరిష్కరించడం లేదన్నారు. పసుపు నకు గాని, చెరుకునకు గాని, మద్దతు ధరలలో చోటు దక్కలేదన్నారు. అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దేశెట్టి సాయిరెడ్డి మాట్లాడుతూ జిల్లాలో గల రెండు చక్కర ఫ్యాక్టరీలను తెరిపించి ప్రభుత్వమే నడిపించాలని, పసుపు బోర్డును ఆర్మూర్ ప్రాంతంలో ఏర్పాటు చేయాలని, రైతులకు రెండు లక్షల లోపు రుణమాఫీ చేసి కొత్త రుణాలు ఇవ్వాలని సాయి రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఫజల్ బీమా పంటల పథకాన్ని అమలు చేయాలని, అన్ని రకాల పంటలకు దొడ్డు వడ్లకు కూడా ప్రభుత్వం ప్రకటించిన విధంగా 500 రూపాయలు బోనస్ ను ఇవ్వాలని, రైతుబంధు డబ్బులు వెంటనే రైతు ఖాతాలో వెయ్యాలని, ధరణి సమస్యలు పరిష్కరించాలన్నారు. పార్ట్- బి లో ఉన్న రైతుల పాత పాస్ బుక్కుల స్థానంలో కొత్తగా డిజిటల్ పాస్ బుక్కులు ఇచ్చి వారికి రైతుబంధు బీమాను వర్తింప చేయాలని అన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి కూలీలకు సంవత్సరానికి ₹200 రోజులు పని దినాలు కల్పించి రోజుకు వారికి 600 రూపాయలు కూలీగా ఇవ్వాలని, అడిగిన ప్రతివారికి జాబు కార్డు ఇవ్వాలన్నారు. అదేవిధంగా రైతాంగపు ఇతర సమస్యలను పరిష్కరించాలని అఖిల భారత రైతు కూలీ సంఘం ఏఐకేఎంఎస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు అగ్గు ఎర్రన్న, బి. సాయిలు, తడకల కృష్ణ గౌడ్, సహయ కార్యదర్శులు ఎల్ . పర్వయ్య, బి. దేవ స్వామి, శ్రీనివాస్ రెడ్డి, జిల్లా నాయకులు గోపాల్, గుండ్ల నాగేష్, రాపాని గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.



జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శనివారం,
22-06-2023


# శాంతి భద్రత పరిరక్షణ కోసమే ఆకస్మిక తనిఖీలు : సిఐ శశిధర్ రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:

మందమర్రి పోలీస్ సర్కిల్ పరిధిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు, శాంతి భద్రతల పరిరక్షణ కోసమే పోలీస్ యంత్రాంగం ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తుందని మందమర్రి సిఐ కె శశిధర్ రెడ్డి తెలిపారు. పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్ తో కలిసి ఆయన ఇతర రాష్ట్రాల కార్మికులు పనిచేసే పరిశ్రమలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిఐ శశిధర్ రెడ్డి మాట్లాడుతూ, మందమర్రి సర్కిల్ పరిధిలో గల పరిశ్రమలలో వివిధ రాష్ట్రాల నుండి వచ్చి పని చేసే కార్మికుల పూర్తి సమాచారం యాజమాన్యాల దగ్గర ఉండాలని, ఆయా రాష్ట్రాలలో వారి మీద ఏమైనా నేర చరిత్ర ఉందా అని సమాచారం తెలుసుకోవాలని, ఇక్కడ పనిచేయడానికి వచ్చే, పోయే కార్మికుల, సమాచారం ను స్థానిక పోలీస్ స్టేషన్ లో ఇవ్వాల్సిందిగా సూచించారు. యజమాన్యాలు కార్మికులకు సరియైన వసతులు కల్పించి, వారి బాగోగులు చూసుకోవాలన్నారు. అదే విధంగా పరిశ్రమలలో అన్ని ప్రదేశాలు కనబడేటట్లు సిసి కెమెరాలు అమర్చుకోవాల్సిందిగా సూచించారు. కార్మికులు ఎలాంటి చెడు వ్యసనాలకు బానిస కాకుండా జీవించాలన్నారు. ఈసందర్భంగా కార్మికుల పని ప్రదేశాలను, నివాస స్థలాలను, వారికి కల్పించిన వసతులను గురించి కార్మికులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్ఐ రాజశేఖర్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే వివేక్‌ను విమర్శించే అర్హత రాజా రమేష్‌కు లేదు

## కాంగ్రెస్ నేత మంద తిరుమల్ రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి ని దళిత ద్రోహి అంటూ విమర్శించడం సరైనది కాదని, ఎమ్మెల్యే వివేక్ ను విమర్శించే అర్హత బిఆర్ఎస్ నేత డాక్టర్ రాజా రమేష్ కు లేదని కాంగ్రెస్ నాయకులు మంద తిరుమల్ రెడ్డి తెలిపారు. శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సైనికుడిలా పోరాడారని, వివేక్ వెంకటస్వామి జీవితం సమాజం కోసమేనని తెలిపారు. దివంగత నేత గడ్డం వెంకటస్వామి(కాకా)మొదలు కొని నుండి వారి కుమారులు ఎమ్మెల్యే లు వినోద్, వివేక్ లు తోపాటు ఆయన మనవడు పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ లు పెద్దపల్లి పార్లమెంటు ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారన్నారు. పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో గ్రామాలలో, పట్టణాల్లో నీటి ఎద్దడి ఏర్పడినప్పుడు వివేక్, వినోద్ లు ట్యాంకర్ లతో ప్రజలకు నీరు అందించిన ఘనత వారికి దక్కుతుందని తెలిపారు. కేంద్ర మంత్రిగా కాకా వెంకటస్వామి సింగరేణి కార్మికుల సమస్యల కోసం నిరంతరం పోరాడిన గొప్ప నాయకుడని కొనియాడారు. అటువంటి వారిని, వారి కుటుంబాన్ని విమర్శించే అర్హత నియోజకవర్గంలో ఎవరికీ లేదన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎండి పాషా, ముష్కి శ్రీధర్, బండి శంకర్, రాయబారపు కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్‌కు ప్రజా సమస్యలు పట్టవా...?

- ప్రజా సమస్యల పరిష్కారం కోసం సమావేశం నిర్వహించే అర్హత ఆయనకు ఉంది
- ఎమ్మెల్యేగా ఆయన ఓడిపోయినప్పటికీ ప్రజలకు సేవ చేయాలనే ఆలోచనలో షబ్బీర్ అలీ ఉన్నారు
- మహమ్మద్ అలీ షబ్బీర్ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు హెూదాలో సమావేశం నిర్వహించారు
- ఆయన బిజెపి ఎమ్మెల్యే కాదు.. నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే అని గుర్తుంచుకోవాలి
- విమర్శలు మానుకొని నియోజకవర్గ అభివృద్ధిపై దృష్టి సారించాలి
- కాంగ్రెస్ పార్టీని కానీ నాయకులను గానీ విమర్శిస్తే సహించే ప్రసక్తే లేదు
- విలేకరుల సమావేశంలో పీసీసీ కార్యదర్శి గడుగు గంగాధర్ అర్బన్ ఎమ్మెల్యేకు అల్టిమేటం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



ప్రజల సమస్యలు తెలుసుకోవడానికి షబ్బీర్ అలీ ప్రభుత్వ అధికారులతో సమావేశం నిర్వహించారని, దీనిని ప్రశ్నించే అర్హత, హక్కు ప్రతిపక్షాలకు ఏమాత్రం లేదని పీసీసీ కార్యదర్శి గడుగు గంగాధర్ నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యేకు వార్నింగ్ ఇచ్చారు. నియోజకవర్గ సమస్యలను తెలుసుకునేందుకు జిల్లా అధికార యంత్రాంగంతో ప్రభుత్వ సలహాదారుడు మహమ్మద్ అలీ షబీర్ నిర్వహించిన సమావేశాన్ని తప్పుపడుతూ నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా చేసిన అనుచిత వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ భవన్ లో రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గడుగు గంగాధర్ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి గడుగు గంగాధర్ మాట్లాడుతూ మహమ్మద్ అలీ షబ్బీర్ ప్రభుత్వా సలహాదారుడు హెూదాలో ప్రభుత్వ అధికారులతో సమావేశం అయితే దానిని తప్పుపడుతున్న బిజెపి ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ ప్రవర్తనను తీవ్రంగా ఖండిస్తున్నామని, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో షబ్బీర్ అలీని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విభాగాలకు సలహాదారుడిగా నియమించారని తెలిపారు. కావున షబ్బీర్ అలీ ప్రభుత్వ అధికారులతో సలహాదారుడు హెూదాలో ఏమైనా సమస్యలు ఉంటే తెలుసుకోవడానికి మీటింగ్ నిర్వహిస్తే దానిని తప్పుపడుతున్న బిజెపి నాయకుల తీరును తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని ఆయన అన్నారు. ప్రభుత్వంలో హెూదా ఉన్న వ్యక్తిగా ఎక్కడైనా ప్రజల సమస్యల పట్ల మీటింగ్ పెట్టే అర్హత షబ్బీర్ అలీకి ఉందని ఆయన అన్నారు. అర్బన్ ఎమ్మెల్యేగా దన్పల్ సూర్యనారాయణ ప్రజల సమస్యల గురించి పట్టించుకోరా అని ప్రశ్నించారు. నిజామాబాద్ అర్బన్ లో షబ్బీర్ అలీ ఓడిపోయినప్పటికీ ప్రజలకు సేవ చేయాలనే ఆలోచనతో నిజామాబాద్ అర్బన్ లో క్యాంపు కార్యాలయం ఏర్పాటు చేశారని, ప్రజలకు సంబంధించిన సమస్యలు ఏవైనా గాని ఆసుపత్రి సమస్యలు గానీ డివిజన్లో అభివృద్ధి పనులు గాని ఇతర ఏ సమస్యలు ఉన్న పరిష్కరించడానికి క్యాంప్ క్యారాలయాన్ని షబ్బీర్ అలీ ప్రారంభించారని ఆయన అన్నారు. ధన్పాల్ సూర్యనారాయణ బిజెపి ఎమ్మెల్యే కాదని నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గం ఎమ్మెల్యే కావున ప్రజలను విభజించి చూడకుండా నియోజకవర్గానికి కావాల్సిన అభివృద్ధి పనులను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లాలని, నియోజకవర్గం అభివృద్ధి చెందే విధంగా ప్రభుత్వంతో కలిసి కృషి చేయాలని గడుగు గంగాధర్ సూచించారు. రాజకీయ పరిజ్ఞానం లేకుండా ప్రభుత్వం వచ్చిన ఆరు నెలల్లో కాంగ్రెస్ పార్టీ ఏం చేసిందని ప్రశ్నిస్తున్నావని, గడిచిన ఆరు నెలలో మూడు నెలలు ఎన్నికల కోడ్ ఉండడం వల్ల పథకాలు అమలు కాలేదని, మిగిలిన మూడు నెలల్లో మూడు గ్యారెంటీ హామీలను నెరవేర్చామని, మిగతావి కూడా త్వరలోనే నెరవేరుస్తామని గడుగు గంగాధరన్నారు. ధన్పాల్ విమర్శలు చేయకుండా నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయాలని దానికి రాష్ట్ర ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం అందిస్తామని, జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు అందరం సహకారం అందిస్తామని ఆయన తెలిపారు. అంతేకానీ కాంగ్రెస్ నాయకులను విమర్శిస్తే ఊరుకోమని అభివృద్ధి కొరకు సహకారం అందిస్తామని, షబ్బీర్ అలీ జిల్లా సమస్యలు తెలుసుకోవడానికి వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్ళడానికి మాత్రమే ప్రభుత్వ అధికారులతో సమావేశం అయ్యారని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో డిల్లి భక్తవత్సలం, జావేద్ అక్రమ్, కౌడపు శరత్ పాల్గొన్నారు.

# యోగ అనేది పూర్వీకులు ఇచ్చిన గొప్ప వరం

## జిల్లా సంక్షేమ అధికారిని రసూల్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

మానవ జీవితంలో మనం శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండేందుకు యోగా అనేది పూర్వికులు మనకు ఇచ్చిన గొప్ప వరమని జిల్లా సంక్షేమ అధికారిని రసూల్ బి తెలిపారు. నిత్యం యోగ ధ్యానం, ఆసనాలు చేయడం ద్వారా ఆరోగ్యంగా ఉండవచ్చునని సూచించారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని కంటేశ్వర్ బైపాస్ రోడ్డులో గల స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీ కన్స్ట్రక్షన్ అందుల వనరుల కేంద్రం ఆవరణలో అంతర్జాతీయ యోగా దినోత్సవం ప్రిన్సిపాల్ జ్యోతి, కార్యదర్శి డాక్టర్ సూరి సిద్దయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మానసిక దివ్యంగా విద్యార్థులు అయినప్పటికీ యోగాసనాలు ధ్యానం వేసి అబ్బురపరిచారు. యోగాసనాలకు శిక్షణ ఇచ్చిన యోగ ఉపాధ్యాయురాలిని అభినందించారు. అనంతరం వారు మాట్లాడుతూ యోగా అనేది పూర్వీకులు మనకు ఇచ్చిన ఒక ఆరోగ్య సంరక్షణ కు సంబంధించిన ఓ వరం అన్నారు. ప్రస్తుతం ఉరుకుల పరుగుల జీవితంలో పూర్వికులు ఇచ్చిన సంపద ను మనం సద్వినియోగం చేసుకోకుండా ఎక్కువగా ఆస్పత్రుల చుట్టూ తిరగడం జరుగుతుందన్నారు. యోగ, ధ్యానం, ఆసనాలు వేయడం ద్వారా మనిషి శారీరిక మానసిక ఉల్లాసంతో సంపూర్ణ ఆరోగ్య వంతులుగా ఉండవచ్చునని చెప్పారు. యోగాసనాలు వేయడం ద్వారా శరీరంలో మనకు తెలియకుండా ఓ ప్రశాంతమైన మనస్సుతో ఉండగలుగుతామన్నారు. దీనివల్ల ఎలాంటి చిన్నపాటి సమస్యలు వచ్చిన చిరాకు కోపం అనేది లేకుండా ప్రశాంతంగా పని చేసుకుని ముందుకు వెళ్లగలమని తెలిపారు. మన భారతీయ సంస్కృతి సాంప్రదాయాలు యోగాసనాలు ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ఉన్న పలు దేశాల్లో కూడా ప్రధాని నరేంద్ర మోడీ ద్వారా తెలిసిందన్నారు. అన్ని దేశాల చూపు కూడా మన ప్రాచీన వైద్యం, అలాగే మన ఆరోగ్యంగా ఉండడానికి యోగాసనాలు ఎంతో దోహదపడుతున్నాయని అక్కడ కూడా ప్రజలు యోగాసనాలకు




ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండడం ద్వారా దేనినైనా సాధించవచ్చు అన్నారు. యోగా అనేది ప్రతి ఒక్కరికి ఎంతో ముఖ్యమని తెలిపారు. 40 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరు కచ్చితంగా యోగాసనాలు వేయడం ద్వారా ఆరోగ్యవంతులుగా ఉండడం సాధ్యమన్నారు. అయితే స్నేహ సూసైడ్ దివ్యాంగ పాఠశాల విద్యార్థిని విద్యార్థులు సుమారు 32 ఆసనాలు ఒక ప్రక్రియ గా వేయడం ఎంతో సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో నగర మీరు దండు నీతూ కిరణ్, నిజామాబాద్ రూరల్ సిడిపిఓ స్వర్ణలత, స్నేహ సొసైటీ విమల యోగ టీచర్ వీణ, స్నేహ సొసైటీ సభ్యులు తాటి వీరేశం, తాటిలత, గంగాధర్, విద్యార్థిని విద్యార్థులు, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

# యోగతోనే సంపూర్ణ ఆరోగ్యం



## అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

టైమ్స్ ఆఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మణ్

ప్రతినిత్యం మన దైనందిక జీవితంలో యోగా చేయడం వల్ల శారీరక మానసిక రుగ్మతలు దూరమవుతాయి.యోగా సాధన తో సంపూర్ణ ఆరోగ్యం సొంతమవుతుందని జిల్లా అదనపు కలెక్టర్ పేర్కొన్నారు.శుక్రవారం అంతర్జాతీయహాయోగా దినోత్సవం పురస్కరించుకొని జిల్లా యువజన మరియు క్రీడా శాఖ, శ్రీ వశిష్ట యోగా కేంద్రం సంయుక్తంగా మెదక్ స్టేడియం లో నిర్వహించిన అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలన కావించి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరంజూన్ 21న యోగా దినోత్సవం జరుపుకుంటామని ఇందులో భాగంగా మన జిల్లాలో స్టేడియం నందు ఈ కార్యక్రమాన్ని నిర్వహించు



కుంటున్నామని చెప్పారు. యోగాతో శారీరక, మానసిక ఆరోగ్య ప్రయోజనాలు ఆధ్యాత్మిక, ప్రయోజనాలు కలుగుతాయని వీటిపై అవగాహన పెంచుకోవడం కోసమే ప్రతి ఒక్కరూ ప్రపంచ యోగా దినోత్సవం జరుపుకోవాలని చెప్పారు. మనుషులలో ఉన్నటువంటి ఒత్తిడిని, ఆందోళనను తగ్గించి, వారిని నిరాశ, నిస్పృహల నుండి బయటకు తీసుకురావడానికి ఉపయోగపడుతుందని అన్నారు అనంతరం యోగా గురువు రవి నాయక్ ద్వారా యోగాలో ఉన్న అన్ని అంశాలను సాధన చేశారు యోగ దినోత్సవ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల నిర్వహణ అధికారి నాగరాజు , యోగా గురువులు రవి, దామోదర్ రెడ్డి , బార్ అసోసియేషన్ అధ్యక్షులు సుభాష్ చంద్ర గౌడ్ ,డిగ్రీ కళాశాల అధ్యాపకులు , సీనియర్ సిటిజన్ ఫోరం సభ్యులు ఆనందం, నెహ్రూ యువ కేంద్ర కోఆర్డినేటర్ కిరణ్ ఫుట్బాల్ ,అథ్లెటిక్స్ క్రీడాకారులు, సంక్షేమ గురుకుల పాఠశాలల విద్యార్థులు ,వాకర్స్ అసోసియేషన్ మెంబర్స్ ఉద్యోగులు ఆయుష్ బృందం వివిధ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన విద్యను అందించుటకు కృషి చేయాలీ

## మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

టైమ్స్ ఆఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మణ్





ప్రభుత్వ విద్యా ప్రమాణాలు మెరుగు పరిచేందుకు జిల్లా పాలన అధికారి తీసుకుంటున్న చర్యలు క్షేత్ర స్థాయిలో సత్ఫలితాల నుస్తాయని మెదక్ జిల్లా టీచర్స్ అసోసియేషన్ యూనియన్ పేర్కొన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాధాకృష్ణ ఆధ్వర్యంలో టీచర్స్ అసోసియేషన్ సభ్యులు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ బడిబాడ సాంగ్ రూపొందించిన సందర్భంగా మర్యాద పూర్వకంగా కలిసి కలెక్టర్ ను అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఉపాధ్యాయ సంఘాలకు తగు సూచనలు చేస్తూ నాణ్యమైన గుణాత్మక విద్యను అందించుటకు విశేష కృషి చేయాలని హైస్కూల్లో పని చేస్తున్న సైన్స్ మ్యాక్స్ ఉపాధ్యాయులకు ఈ విద్యా సంవత్సరం ఆ సబ్జెక్టులలో అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలన్నారు. తద్వారా ఉత్తమ ఫలితాలు సాధ్యపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.బడిబాట కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయడమే కాకుండా క్షేత్రస్థాయిలో జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలో నైపుణ్యం గల ఉపాధ్యాయులతో విద్యాబోధన చేసేందుకు ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్లేందుకు సలహాలు సూచనలు అందించడం ద్వారా సాధ్యపడుతుందని చెప్పారు.బడిబాట కార్యక్రమం పై వీడియో సాంగ్ రూపొందించి ప్రచారం చేయడం ద్వారా విద్యతోనే నైతిక విలువలు ఏర్పడతాయని సమాజంలో విద్య యొక్క పాత్ర ఎంత ముఖ్యమైనదో విద్యార్థి దశ నుండే వీటి ప్రాముఖ్యత గురించి వివరించి ప్రచారం చేయడం ప్రభుత్వ విద్యా ప్రమాణాలపై వారికున్న మక్కువ తేటతెల్లమవుతుందని ఉపాధ్యాయ సంఘాలు కలెక్టర్ ను కొనియాడారు పూల బొకేలు శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాధాకృష్ణ మెదక్ జిల్లా టీచర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు

# శిశు మందిర్ పాఠశాలలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

శ్రీ సరస్వతీ శిశుమందిర్ లో ఘనంగా యోగ డే దినోత్సవని శుక్రవారం రోజున ఘనంగా జరిపారు. విద్యార్థులు శుద్ధిక్రియలు ,ఆసనాలు, సూర్య నమస్కారాలు, ప్రాణాయామం మొదలగునవి ప్రదర్శించారు. ఈ కార్యక్రమం విశిష్టతను శ్రీనిత మాతాజీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఆచార్యులు, మాతాజీలు, తదితరులు, పాల్గొన్నారు.



జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శనివారం,
22-06-2023


## లిఫ్ట్ ఏర్పాటు చేయాలి

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



బెల్లంపల్లి మున్సిపల్ కార్యాలయంలో లిఫ్ట్ ఏర్పాటు చేయాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి (విహెచ్పిఎస్) జాతీయ నాయకుడు పెద్దపల్లి సత్యనారాయణ కోరారు. ఈమేరకు శుక్రవారం బెల్లంపల్లి పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ ఎన్ వెంకటేశ్వర్లు లకు వినతి పత్రం అందజేశారు. ఈ సత్య నారాయణ మాటా ్లడుతూ,బెల్లంపల్లి పట్టణంలో దివ్యాంగులు సుమారు వెయ్యి మందికి పైగా ఉంటారని,మున్సిపల్ కార్యాలయం పై అంతస్తులో ఉండటం వల్ల పని నిమిత్తం మున్సిపల్ కార్యాలయానికి వచ్చే వికలాంగులు చాలా ఇబ్బందులు పడవలసి వస్తుందని తెలిపారు. మున్సిపల్ కార్యాలయానికి లిఫ్ట్ ఏర్పాటు చేయడం వల్ల వికలాంగులు తమ సమస్యలు నేరుగా అధికారులకు విన్నవించుకునే అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో విహెచ్పిఎస్ బెల్లంపల్లి పట్టణ నాయకులు చింతల రాజ్ కుమార్, ఏలూరు కిషోర్, అల్లి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## యోగాతో ఆరోగ్యంతో పాటు మానసిక ఉల్లాసం



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

ప్రతిరోజు ఒక గంట సమయాన్ని యోగాకు కేటాయించి, యోగా చేసినట్లయితే ఆరోగ్యంతో పాటు మానసిక ఉల్లాసం కలుగుతుందని సింగరేణి ఏరియా జిఎం ఏ మనోహర్ తెలిపారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం ఏరియాలోని అన్ని గనులు, విభాగాలు యోగ కార్యక్రమాలు నిర్వహించగా,పట్టణంలోని ఏరియా జిఎం కార్యాలయంలో నిర్వహించిన యోగా కార్యక్రమాలకు ఏరియా జిఎం ఏ మనోహర్ ముఖ్య అతిథిగా విచ్చేసి, కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ఉద్యోగులతో కలిసి యోగాసనాలు వేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ముందుగా సింగరేణి ఉద్యోగులకు,అధికారులకు, యూనియన్ నాయకులకు, ప్రజలకు అంతర్జాతీయ యోగ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ప్రస్తుత కాలంలో ఆరోగ్యంగా ఉంటేనే రోగనిరోధక శక్తి పెరగడంతో పాటు ఇన్ఫెక్షన్ల భారీన పడకుండా ఉంటామన్నారు.సంస్థ ఉద్యోగులు ఆరోగ్యంగా ఉంటేనే సంస్థ ఉత్పత్తి ఉత్పాదకతను పెంచుకోవడం తోపాటు రక్షణతో కూడిన ఉత్పత్తిని సాధించుకోగలమని తెలిపారు. ఈకార్యక్రమంలో ఏరియా ఎస్ఓటు జిఎం రాజేశ్వర్ రెడ్డి, ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ,డివైపిఎం మైత్రేయ బంధు, ఎండి ఆసిఫ్, యోగా గురువు ముల్కల శంకర్, జిఎం కార్యాలయ ఉన్నతాధికారులు,ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ ఆదర్శ పాఠశాలను తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్

టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:



బాన్సువాడ నియోజకవర్గం నసురుల్లాబాద్ మండలం కేంద్రంలో గల అమ్మ ఆదర్శ పాఠశాలను శుక్రవారం కామారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ డి. శ్రీనివాస్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు.పాఠశాలలో విద్యార్థులకు కల్పిస్తున్న వసతులను పరిశీలించారు.పాఠశాల పెండింగ్ నిర్మాణ పనుల ప్రధానోపాధ్యాయుల్ని అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు అమ్మ ఆదర్శ కమిటీలు,ఉపాధ్యాయులు,కృషి చేయాలని సూచించారు.ఆయన వెంట విద్యాశాఖ అధికారులు,ఉన్నారు.

## స్వరాష్ట్రం కోసం జీవితాన్నే త్యాగం చేసిన మహనీయుడు ప్రొ.జయశంకర్



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

స్వరాష్ట్రమే లక్ష్యంగా తెలంగాణ భావజాల వ్యాప్తి కోసం జీవితాన్నే త్యాగం చేసిన మహనీయుడు ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ అని బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు జె రవీందర్ తెలిపారు.ప్రొఫెసర్ జయశంకర్ 13వ వర్ధంతిన్ని పురస్కరించుకొని శుక్రవారం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలోని పాత బస్టాండ్ ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి,ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం జె రవీందర్ మాట్లాడుతూ,తెలంగాణ ఉద్యమంలో ప్రొఫెసర్ జయశంకర్ సేవలను కొనియాడారు.ఈకార్యక్రమంలో బిఆర్ఎస్, టిబిజికెఎస్ నాయకులు ఓ రాజశేఖర్, మద్ది శంకర్, ఎండి అబ్బాస్,బట్టు రాజ్ కుమార్,బడికెల సంపత్ కుమార్, బర్ల సదానందం, ఎంవి గుణ,మొగరం శ్రీనివాస్, తొగరి వెంకన్న, పార్టీ,అనుబంధ సంఘాల నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి బొగ్గు బ్లాకుల వేలం టెండర్లను విరమించుకోవాలి

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-




కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం సింగరేణి బొగ్గు బ్లాకులను వేలం వేయడాన్ని వెంటనే విరమించుకోవాలని, అదేవిధంగా సింగరేణిలో రాజకీయ జోక్యం పక్కన పెట్టాలని సింగరేణి కాంగ్రెస్ కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ, బ్రాంచ్ ఉపాధ్యక్షుడు భీమనాథుని సుదర్శన్ లు డిమాండ్ చేశారు. హైదరాబాదులో నిర్వహిస్తున్న బొగ్గు బ్లాక్ ల వేలంపాటకు నిరసనగా శుక్రవారం ఏరియాలోని అన్ని గనులు, విభాగాలలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి, నిరసన వ్యక్తం చేసి, ఆయా విభాగాల అధికారులకు,ఏరియా జిఎం ఏ మనోహర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,అతి పెద్ద ప్రభుత్వ రంగ సంస్థ అయిన సింగరేణిని బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ స్థాయి కంపెనీ లాగా చూడకూడదని దాని వెనకాల లక్షలాదిమంది ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి పొందుతున్నారని తెలిపారు. విభజన హామీల్లో భాగంగా బిజెపి ప్రభుత్వం సింగరేణికి సహకరిస్తానని చెప్పడం జరిగిందని, బయ్యారం ఉక్కు పరిశ్రమ, రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తామని చెప్పినా, బయ్యారం ఉక్కు పరిశ్రమ ఫీజుబులిటీ లేదని చెప్పడం జరిగిందని అన్నారు.కానీ తెలంగాణలో అతిపెద్ద సంస్థగా ఉన్న సింగరేణి ఆర్థికంగా సహకరించకుండా,సింగరేణి ప్రభుత్వ రంగ సంస్థను నిర్వీర్యం చేయడానికి కుట్ర జరుగుతుందని ఆరోపించారు. ఇప్పటికైనా సింగరేణి ఖర్చుపెట్టుకొని టేక్ ఓవర్ చేస్తున్న బ్లాకులను సింగరేణికే ఇవ్వాలని, అదేవిధంగా శ్రావణపల్లి బ్లాక్ ను సింగరేణికే కేటాయించాలని డిమాండ్ చేశారు. నూతన గనుల అనుమతులన్నీ కేంద్ర ప్రభుత్వం వద్దనే ఉన్నాయని వాటిని అనుమతించాలని కోరారు. నాలుగు బ్లాకులను శ్రావణపల్లి, మణుగూరులో ఓసి టు బ్లాకులు సింగరేణికి రాకపోతే 2030లో సింగరేణి అక్కడ మూతపడే ప్రమాదం ఉందని, దానితో అక్కడ పనిచేసే వేలాది కార్మికులు రోడ్డున పడతారని ఆవేదన వ్యక్తం చేశారు. సింగరేణిలో పలు గనులు మూతపడుతున్నాయని,ఇప్పటికే ఏరియాలోని కేకే 1 గని మూతపడిందని, ఈ సంవత్సరం డిసెంబర్ నాటికి ఆర్కే ఓసిపి మూతబడపోతుందని, దీంతో ఈప్రాంతం నిర్వీర్యమయ్యే ప్రమాదం ఉందన్నారు. ఈ ప్రాంతంలోని శ్రావణ్ పల్లి, కేకే 6 లాంటి గనులు సింగరేణికి వస్తే మనుగడ ఉంటుందని తెలిపారు. శ్రావణ్ పల్లి లాంటి గిరిజన ప్రాంతంలో నడిపించే గనులను సింగరేణి నడిపించాలని చట్టం చెబుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రం నుండి కేంద్ర బొగ్గు శాఖ మంత్రిగా కిషన్ రెడ్డి ఉండడం గర్వకారణమే కానీ, అవకాశం ఉన్నంత మేరకు ప్రధానమంత్రి తో మాట్లాడించి, తెలంగాణను మిగతా రాష్ట్రాలతో చూడకుండా, విభజన అంశాలను నెరవేర్చే విధంగా కిషన్ రెడ్డి ప్రయత్నం చేయాలని కోరారు. అలాంటిది చేయకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాజకీయాలు చేస్తూ ఒకరి మీద ఒకరు నిందలు వేసుకొని, సింగరేణి బ్లాకులను ప్రైవేటుపరం చేస్తున్నారని ఆరోపించారు. సింగరేణి సంస్థ వేలం పాల్గొనకుండానే బ్లాక్ లను అప్పజెప్పే విధంగా చూడాలని డిమాండ్ చేశారు. పాలక ప్రభుత్వాలు సింగరేణి వేలం టెండర్లు అంశం సున్నితమైనదిగా చూడాలని, సున్నితంగానే సమస్యను పరిష్కరించాలని కోరారు. లేని పక్షంలో సింగరేణి వ్యాప్తంగా అన్ని డిపార్ట్మెంట్, గనులపై ధర్నాలు నిర్వహించి, పెద్ద ఎత్తున నిరసన తెలియజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బొగ్గు బావుల వేలంపై నిరసనలకు కదిలిన కార్మికులు



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

హైదరాబాద్ లో నిర్వహిస్తున్న బొగ్గు గనుల పదవ వేలంపాటలో రాష్ట్రంలోని శ్రావణ్ పల్లి బొగ్గు బ్లాక్ వేలంపాటలకు పెట్టడాన్ని వ్యతిరేకిస్తూ సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు శుక్రవారం అన్ని గనులపై నల్ల బ్యాడ్జీలతో నిరసనలు తెలపడంతో పాటు కలిసి వచ్చిన కార్మిక సంఘాలను కలుపుకొని నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలు కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం ఆధీనంలో ఉండవలసిన జాతీయ సంపదైన బొగ్గును ప్రభుత్వ రంగ సంస్థలకు ఇవ్వకుండా, ప్రైవేటు పెట్టుదారులకు కట్టబెడుతూ, ప్రభుత్వ రంగానికి భవిష్యత్తు లేకుండా చేస్తున్న మోడీ విధానాలు కార్మికులు అర్థం చేసుకోవాలన్నారు. రాష్ట్రం నుండి ఎన్నికైన ఎంపీ, బొగ్గు రంగానికి కేంద్ర మంత్రిగా ఉండి, తెలంగాణలోని బొగ్గు గనులను వేలం వేస్తున్న విధానాలను రాష్ట్ర ప్రజలు క్షమించరని తెలిపారు. ఇప్పటికే తెలంగాణలోని ఆరు బొగ్గు గనులకు ఎక్స్ప్లోరేషన్ ద్వారా 60 కోట్ల వరకు ఖర్చు పెట్టడం జరిగిందని, వాటికి అనుమతులు ఇవ్వమంటే ఇవ్వకుండా, పెండింగ్లో పెడుతూ, ప్రైవేట్ వారికి కట్టబెడుతున్నారంటే బీజేపీ ప్రభుత్వ విధానమేమిటో కార్మికులందరూ అర్థం చేసుకోవాలన్నారు. తెలంగాణ బొగ్గు గనులను వేలంపాటలు లేకుండా సింగరేణి కేటాయించాలని,లేదంటే భవిష్యత్తులో అన్ని కార్మిక సంఘాలను కలుపుకొని గతంలో 2021లో చేసినట్లు సమ్మె చేయడానికి సైతం వెనకడుగు వేయబోమని, పోరాటాలకు కార్మికులందరూ సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క వైపు సింగరేణి వేలం పాటలో పాల్గొనమని చెబుతూనే, మరోవైపు కేంద్ర ప్రభుత్వంకు విన్నవిస్తామని చెబుతున్న రెండు నాలుకల సిద్ధాంతాన్ని వదిలివేసి, సింగరేణికి బొగ్గు గనులు ఇచ్చేలా కృషి చేయాలని డిమాండ్ చేశారు. అవసరమైతే సింగరేణిలో వాటాదారులుగా ఉన్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇద్దరు కలిసి, కొత్త గనులు కేటాయించకపోతే సింగరేణి భవిష్యత్తు ఏమవుతుందో గ్రహించాలన్నారు. సింగరేణిలో వచ్చిన లాభాల నుండి డివిడెంట్లు తీసుకోవడానికి చూపే ఉత్సాహము, సింగరేణికి కొత్త గనులు కేటాయించడంలో ఎందుకు చూపెట్టడం లేదని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు, కార్యకర్తలతో పాటు పలు కార్మిక సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సింగరేణీయులు తమ ఆరోగ్యంపై జాగ్రత్తలు వహించాలి

యోగా గురువు కొంపెల్లి రమేష్



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

ప్రకృతికి విరుద్ధంగా బొగ్గు గనులలో పనిచేసే సింగరేణి ఉద్యోగులు తమ ఆరోగ్యం పట్ల తగు జాగ్రత్తలు వహించాలని యోగా గురువు కొంపెల్లి రమేష్ సూచించారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం ఏరియాలోని కేకే 5 గనిపై నిర్వహించిన యోగా కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై, ఉద్యోగులకు అధికారులకు యోగ పై అవగాహన కల్పిస్తూ, వారిచే యోగ ఆసనాలు చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, యోగాతో సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని, ప్రతిరోజు ఎవరి సమయానుకూలంగా వారు ఉదయం లేదా సాయంకాలం సమయంలో యోగా, ధ్యానం, వ్యాయామం, నడక లాంటివి చేయడం వలన ఆరోగ్యంగా జీవించే అవకాశాలు మెండుగా ఉంటాయని తెలిపారు. పరిమిత భోజనంతోపాటు మంచిగా నిద్ర పోవడం అలవాటు చేసుకోవాలని, అదేవిధంగా మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, మంచి అలవాట్లు ఆరోగ్యానికి ఔషధంగా పని చేస్తాయని సూచించారు. కోట్లు సంపాదించిన ఆరోగ్యంగా లేకపోతే అది నిరుపయోగమని,వ్యాధుల బారిన పడి, వైద్యశాలల చుట్టూ తిరిగే కన్నా పరిమిత భోజనం, ఆరోగ్య సూత్రాలు పాటించడం మంచిదని తెలిపారు. సింగరేణి ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యుల ఆరోగ్యం కోసం యాజమాన్యం చేపడుతున్న చర్యలు అభినందనీయమని కొనియాడారు. అనంతరం ఆయన వివిధ యోగాసనాలు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో గని మేనేజర్ అల్లావుద్దీన్, సంక్షేమ అధికారి కార్తీక్, అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## నసురుల్లాబాదులో అంతర్జాతీయ యోగా దినోత్సవం



టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గ నసూర్లబాద్ మండల కేంద్రం అంగన్వాడి కేంద్రంలో శుక్రవారం అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ వాణి పిల్లల చేత యోగాసనాలు చేయించి, యోగా సాధన వల్ల కలిగే ప్రయోజనాలు పిల్లలకు వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ గౌరమ్మ ,విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు, పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ తో సమావేశమైన ఏరియా జిఎం మనోహర్

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నూతన జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఐఏఎస్ తో సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్ ఏ మనోహర్ శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసి, వారితో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతూ, మొక్కను బహు కరించారు. అనంతరం ఏరియా లోని గనులు, బొగ్గు ఉత్పత్తికి సంబంధించిన వివరాలకు కలెక్టర్ కు తెలియ జేస్తూ, ఆర్ ఎండ్ ఆర్ సమస్యల గురించి కలెక్టర్ తో చర్చించగా, కలెక్టర్ సానుకూలంగా స్పందించి, సాధ్యమైనంత త్వరగా సమస్యలకు పరిష్కారం చూపిస్తానని హామీ ఇచ్చారు.

## లేడీస్ క్లబ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

పట్టణంలోని ఎల్లందు క్లబ్ లో శుక్రవారం ఏరియా లేడీస్ క్లబ్ ఆధ్వర్యంలో పదవ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి క్లబ్ అధ్యక్షులు ఏ సవితా మనోహర్ ముఖ్యఅతిథిగా హాజరై, కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, ముందుగా అందరికీ అంతర్జాతీయ యోగా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఒక్కరూ రోజు గంట సమయాన్ని కేటాయించి, యోగా చేస్తుంటే, ఆరోగ్యంతో పాటు మానసిక విలాసం కలుగుతుందన్నారు. అనంతరం క్లబ్ సభ్యులతో కలిసి యోగా చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి శ్రీవాణి, కోశాధికారి కవిత, గేమ్స్ కార్యదర్శి ఊర్మిళ పాల్గొన్నారు.

## పారదర్శకంగా క్వార్టర్ల కౌన్సెలింగ్



టైమ్స్ ఆఫ్ వార్త మందమర్రి:-

ఏరియాలోని ఖాళీగా ఉన్న సూపర్వైజర్ క్వార్టర్ల కేటాయింపు కొరకు సింగరేణి సూపర్వైజర్ ఉద్యోగులకు పారదర్శకంగా కౌన్సెలింగ్ నిర్వ హించినట్లు ఏరియా సింగరేణి అధికారులు తెలిపారు. శుక్రవారం ఏరియాలోని సిఈఆర్ క్లబ్లో క్వార్టర్ల కొరకు దరఖాస్తు చేసుకున్న ఉద్యోగులకు కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సింగరేణి అధికారులు మాట్లాడుతూ, ఏరియాలో ఖాళీగా ఉన్న సూపర్వైజర్ క్వార్టర్ల కేటాయింపు కొరకు 9క్వార్టర్ లను ప్రకటించగా,వీటికి 12మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకున్నారని, దరఖాస్తు చేసుకున్న ఉద్యోగులకు కౌన్సిలింగ్ నిర్వహించి,సీనియార్టీ ప్రకారం ఉద్యోగులకు 3గురికి క్వార్టర్లను కేటాయించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలోఏరియా ఎస్ఓటు జిఎం ఏ రాజేశ్వర్ రెడ్డి, కేకే గ్రూప్ ఏజెంట్ రామదాసు, ఐఈడి డివైజిఎం రాజన్న,డివైపిఎం లు మైత్రేయ బంధు,ఏరియా పర్సనల్ విభాగం కార్యాలయ సూపరింటెండెంట్ రాయలింగు,ఎస్ అండ్ పిసి సిబ్బంది పాల్గొన్నారు.





# ప్రొఫెసర్ జయశంకర్ సార్ సేవలు చిరస్మరణీయం

## ఎల్బీనగర్ నియోజకవర్గ విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం అధ్యక్షులు పర్వతం శ్రీనివాస చారి

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:

తెలంగాణ జాతి పిత విశ్వకర్మ ముద్దుబిడ్డ,దివంగత ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ తెలంగాణ సాధన లో ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని ఎల్బీనగర్ నియోజకవర్గం విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం అధ్యక్షులు పర్వతం శ్రీనివాసచారి అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ సార్ 13 వ వర్ధంతి సందర్భంగా ఎల్బీనగర్ నియోజకవర్గం విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో ఎల్బీనగర్ చౌరస్తాలో గల జయశంకర్ సార్ విగ్రహానికి ఎల్బీనగర్ నియోజకవర్గం విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం గౌరవ అధ్యక్షులు నాగోజు రామాచారి, ప్రధాన కార్యదర్శి ఆందోజు శ్రీనివాస చారి లతో కలిసి జయశంకర్ సార్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మనిషి జీవితకాలం 100 సంవత్సరాలు అనుకుంటే ప్రజల కోసం వారు చేసిన సేవలు 1000 సంవత్సరాలు గుర్తుంటాయన్నారు. తెలంగాణ స్వరాష్ట్ర సాధన కోసం ఆయన ఉద్యమాలను నడిపి తెలంగాణ కోసం పోరాటం చేసిన వారికి వెన్నుదన్నుగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వేములవాడ మదన్మోహన్ చారి, విశ్వబ్రాహ్మణ మనుమయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు



సుంకోజు కృష్ణమాచారి, స్వర్ణకార సంఘం రాష్ట్ర అధ్యక్షులు వింజమూరి రాఘవాచారి,విశ్వబ్రాహ్మణ సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పులిగిల్ల శ్రీనివాసా చారి జయశంకర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించి తెలంగాణకు ఆయన అందించిన సేవలను కొనియాడారు. అనంతరం విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు సుంకోజు రమేష్ చారి, పెద్ద కొలిమి బ్రహ్మచారి, రాగి పని సతీష్ చారి,నెల్లోజు సాల్వా చారి,మనుమయ సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి వెలకుర్తి చంద్రశేఖర్ చారి, ముక్కురోజు పరిపూర్ణాచారి, ఆందోజు దయానంద చారి,పగిడోజు వెంకటేశ్వర చారి,లింకోజు యాదగిరి చారి, సుంకోజు పోతులూరి చారి, ఎల్బీనగర్ డివిజన్ మనుమయ సంఘం అధ్యక్షులు పడకంటి వెంకటాచారి, చెన్నోజు యాదాచారి, సంబోజు మాధవాచారి, కొండల చారి, శ్రీరామోజు గంగాధరచారి, శ్రీరామోజు రవి చారి, వేణు చారి, కొండోజు వేణుగోపాల్ చారి, సొల్లేటి వెంకటాచారి, చెన్నూర్ సింహాద్రి చారి, మురుముళ్ల బ్రహ్మచారి, కొప్పోజు నాగ చారి, గుంటూరు మచ్చగిరి చారి, పసునూరి నరసింహ చారి ప్రొఫెసర్ జయశంకర్ సార్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.

# టిఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




తెలంగాణ సిద్ధాంత కర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ వర్ధంతిని పురస్కరించుకొని టిఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో కంటేశ్వర్ చౌరస్తా వద్దగల ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన తెలంగాణా రాష్ట్రం ఏర్పాటుకు చేసిన కృషి చేసిన ఆయన ఆశయాలను గుర్తుచేసుకుని ఆయనకు నివాళ్ళు అర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామ్ కిషన్ రావు-రాష్ట్ర నాయకులు, ప్రభాకర్ రెడ్డి మాజీ నూడ చైర్మన్, ఎనగందుల మురళీ మజీ కర్పొరటర్, నర్సింగ్ రావు మండల పార్టీ అధ్యక్షుడు నవీపేట్, శంకర్ - మాజీ కంటేశ్వర్ టెంపుల్ డైరెక్టర్ నర్సింగ్ రావు-మండల పార్టీ ఉపాధ్యక్షుడు నవీపేట్ పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలోని బురదగూడెంలోని లిటిల్ ఫ్లవర్స్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా యోగా గురువు కొంపెల్లి రమేష్, పాఠశాల చైర్మన్ దామెర్ల సిద్దయ్య, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా చెస్ అభివృద్ధి కమిటీ చైర్మన్ ఈగ కనకయ్య లు హాజరయ్యారు. ఈ సందర్భంగా యోగా గురువు రమేష్ పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు యోగా ఆసనాలు ఎలా వేయాలో నేర్పించారు. ఈకార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ఆఫీస్ బేరేర్లు తదితరులు పాల్గొన్నారు.

# మధుశ్రీ బర్త్ డే వేడుకల్లో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ గ్రామీణ మండలం బోర్లం గ్రామంలో బి ఆర్ ఎస్ నాయకులు మన్నె చిన్న సాయిలు అరుణ కూతురు బర్త్ డే వేడుకలల్లో పాల్గొనిఆ చిన్నారి మధుశ్రీకిజన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ శుక్రవారం భరోసా నాయకులు ఆశీర్వాదించారు. ఈ కార్యక్రమం లో బాన్స్ వాడ మండల రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, బోర్లం రెడ్డి సంగం అధ్యక్షులు పెద్ద పట్లోళ్ల పర్వం రెడ్డి, మండల బి ఆర్ ఎస్ ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్ గౌడ్, బాన్స్ వాడ మండల బి ఆర్ ఎస్ మైనారిటీ సెల్ అధ్యక్షులు సయ్యద్ జలీల్, బోర్లం సొసైటీ డైరెక్టర్ మన్నె రమేష్ ,బి ఆర్ ఎస్ మైనార్టీ సెల్ గ్రామ అధ్యక్షులు సయ్యద్ అమిన్, గ్రామ అంబేద్కర్ సంగం నాయకులు డాక్టర్ సాయిలు, జోగోళ్ళ మోహన్, మన్నె సురేష్, బేగరి కృష్ణ, తదితరులు, పాల్గొన్నారు.

# యోగా గురువు ముల్కల శంకర్ కు ఘన సన్మానం



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా పట్టణానికి చెందిన యోగా గురువు ముల్కల శంకర్ ను యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి మహంత్ అర్జున్ కుమార్ శుక్రవారం ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ముందుగా ప్రజలందరికీ అంతర్జాతీయ యోగ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. యోగా గురువు ముల్కల శంకర్ పట్టణంలో చాలా సంవత్సరాలు నుండి యోగా నేర్పుతూ ప్రజలకి ఆరోగ్య సూచనలు ఇస్తూ, ప్రజల మెప్పు పొందిన యోగా గురువుగా పేరు తెచ్చుకున్నారని కొనియాడారు. ముల్కల శంకర్ సేవలకు యువజన కాంగ్రెస్ నాయకులు ఎప్పుడు తోడుగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో చెన్నూరు యువ నాయకులు ఓరగంటి సురేందర్, పట్టణ యువ నాయకులు శ్రీరామోజు సాయి తేజ, కిరణ్ కుమార్, మద్దెల విజయ్, చిలుముల శ్రీనివాస్, ఠాగూర్ శైలేందర్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల సంఖ్య పెంచేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలి : డీఈవో దుర్గాప్రసాద్



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్దుల సంఖ్య తక్కువ, ఉపాధ్యాయులు ఎక్కువగా ఉండడం పట్ల డీఈవో దుర్గా ప్రసాద్ ఆగ్రహం వ్యక్తంచేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచాలని దీని కోసం ఉపాధ్యాయులు నిరంతరం కృషి చేయాలని డీఈవో దుర్గాప్రసాద్ ఉపాధ్యాయులను ఆదేశించారు. ఎడపల్లి మండలంలోని జాన్కంపేట్ గ్రామంలోని జడ్పీ హై స్కూల్, ప్రైమరీ స్కూల్ ఉర్దూ మీడియం స్కూల్ ను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్బంగా పాఠశాలలో మౌళిక వసతులను పరిశీలించారు.తరగతి గదుల్లోకి వెళ్లి విద్యార్థులతో సౌకర్యాలపై ఆరా తీశారు. బాగా చదువుకొని పాఠశాల కు, గ్రామానికి తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని అన్నారు.అమ్మ ఆదర్శ పాఠశాల పనులు జరిగిన తీరును ఆయన పరిశీలించారు. పనులు చేపట్టడంలో జాప్యం జరుగుతుందని విద్యార్దులు ఇబ్బందులు పడుతున్నారని పాఠశాల ఉపాధ్యాయులు డీఈవో కు తెలిపారు.గ్రామంలో గల ఉర్దూమీడియం పాఠశాలలో 5 తరగతులకు గాను నలుగురు టీచర్లు ఉండగా కేవలం 35 మంది విద్యార్దులు ఉండడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు.పాఠశాలలో టీచర్ల సంఖ్యకు తగ్గట్టుగా విద్యార్దుల సంఖ్యను పెంచాలని సూచించారు. అనంతరం జిల్లా జడ్పీ హైస్కూల్లో ఉపాధ్యాయులతో సమావేశం ఏర్పటు చేసి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాప్రమాణాలు పెంచడానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. ప్రతీ పాఠశాలలో వందశాతం ఉత్తిర్ణత సాదించడానికి ఉపాధ్యాయులు చొరవ తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పి హైస్కూల్, ప్రైమరీ, ఉర్దూ మీడియం స్కూల్ ప్రధా నోపాధ్యాయులు జాన్సన్, హసన్, సుజాతలతో పాటు పలువురు ఉపాధ్యాయులు,పాల్గొన్నారు.

# స్ఫూర్తి ట్రైన్ ది ట్రైన్ వర్క్ షాప్ ఉచిత శిక్షణ శిబిరం సర్టిఫికెట్ల అందజేత

టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం



హైదరాబాద్ ఇంపాక్ట్ క్లబ్ ఇంటర్నేషనల్ ఫౌండర్, మాస్టర్ మోటివేటర్ డాక్టర్ గంప నాగేశ్వరరావు, స్ఫూర్తి ఫౌండర్ శ్యామ్ రాథోడ్,వారి ఆధ్వర్యంలో స్ఫూర్తి ట్రైన్ ది ట్రైన్ వర్క్ షాప్ 155 వ బ్యాచ్ ఉచిత శిక్షణ శిబిరం 40 రోజులు ఆన్లైన్ క్లాసులు,శిక్షణ పూర్తి చేసుకున్న వాళ్లకు సర్టిఫికెట్లు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో 155 వ బ్యాచ్ నుండి బెస్ట్ పర్ఫార్మర్ అవార్డు తీసుకున్న యాదాద్రి భువనగిరి జిల్లా పద్మశాలి మహిళా అధ్యక్షురాలు శ్రీగజం పుష్పలత, ప్రొఫెసర్ విశ్వనాథ్, బెస్ట్ మోటి వేషన్ స్పీకర్ కె.వి ప్రదీప్ వికాస శిక్ష తరగతులు పూర్తిచేసుకుని సర్టిఫికెట్ అందుకున్నారు. ఈ కార్యక్ర్ మంలో పలువురు పుట్టపాక గ్రామస్తులు పాల్గొన్నారు.

# జాతీయ అవార్డుకు ఎంపికైన బన్న లక్ష్మణ్ దాస్




టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

జిల్లాలోని కాసీపేట మండల కేంద్రానికి చెందిన సామాజిక కార్యకర్త,సా స్వచ్ఛంద సంస్థ ఫౌండర్, స్వేరోస్ రాష్ట్ర నాయకులు, సింగరేణి ఉద్యోగి బన్న లక్ష్మణ్ దాస్ బహుజన సాహిత్య అకాడమీ వారి అంబేద్కర్ జాతీయ అవార్డుకు ఎంపికయ్యారు. ఈ మేరకు శుక్రవారం లక్ష్మన్ దాస్ కు ఎంపిక పత్రాన్ని అకాడమీ అకాడమీ ఫౌండర్ డాక్టర్ నల్లా రాధాకృష్ణ, నిర్వాహకులు అందజేశారు. జూన్ 25న హైదరాబాద్ లో నిర్వహించే 7వ జాతీయ సదస్సులో లక్ష్మణ్ దాస్ కు అవార్డు ప్రధానం చేయమన్నారు. అవార్డు ఎంపికైన లక్ష్మణ్ దాస్ ను బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్, చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి లు అభినందనలు తెలియజేశారు. అదే విధంగా పలు కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ, ఏరియాలోని కాసీపేట గనిలో క్లర్క్ గా విధులు నిర్వహిస్తునే సామాజిక కార్యక్రమాలలో పాల్గొనే లక్ష్మణ్ దాస్ కు జాతీయ అవార్డు ఎంపిక కావడం హర్షనీయమని, ఆయనకు అభినందనలు తెలియజేశారు. అదేవిధంగా వివిధ రాజకీయ పార్టీల నేతలు, ప్రజా సంఘాలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు లక్ష్మణ్ దాస్ కు అభినందనలు తెలిపారు.

# రైల్వే స్టేషన్‌లో బాలుడు అదృశ్యం

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్

రైల్వే స్టేషన్ లో బాలుడు అదృశ్యం ఐన సంఘటన వెలుగు చూసింది. మాక్లూర్ మండల మదన్ పల్లి గ్రామానికి చెందిన రెండేళ్లబాలుడు అదృశ్యమైనాడు.స్థానికులు తెలిపిన ప్రకారం వివరాలు ఇలాయున్నాయి. మదన్ పల్లి గ్రామానికి చెందిన దానేవాడా పింకీ, తన రెండు సంత్సరాల కొడుకు మహేందర్ తొ కలిసి, కామారెడ్డి పని నిమిత్తం వెల్లి, గురువారం రాత్రి దాదాపు 9 30 నుండి 10 గంటలమధ్య, రైల్వే స్టేషన్ వచ్చి, ఒకటవ ప్లాట్ ఫారం లో,కొడుకుతో పడుకున్నదని, అర్ధరాత్రి లేచి సరికి తనకొడుకు కనిపించలేదని, పోలీసులకు పిర్యాదు చేసినట్లు స్థానికులు తెలిపారు. ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి యుంది

# గుర్తు తెలియని మృత దేహం లభ్యం



టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్

మాక్లూర్ మండల మామిడిపల్లి ఊర చెరువులో గుర్తింపు తెలియని మృత దేహం లభ్యమయ్యిందని, మమిడిపల్లి గ్రామ పంచాయతి సెక్రెట్రి అరుణ్ తెలిపినప్రకారం వివరాలు ఇలాయున్నాయి. స్థానిక ఊరచెరువులో గుర్తు తెలియని మృతదేహం తెలియాడుచున్నదని విషయం తెలుసుకొని చూడగ, మృతునిపై బట్టలు లేకుండా నీటిపై తెలియాడుచున్న 30 నుండి 35 సంవత్సరాల వయసు గల మగ మృతదేహం కనిపించిందని, దీనితో మాక్లూర్ పోలిస్టేషన్ కు సామాచారం అందించారు. మాక్లూర్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తామని తెలిపినట్లు, జి పి సెక్రెట్రి అరుణ్ తెలిపారు.

# ఉపయోగంలోకి మార్కెట్ షెడ్



టైమ్స్ ఆఫ్ వార్త - భిక్కనూర్

భిక్కనూర్ మండలం పెద్ద మల్లారెడ్డి గ్రామంలో రైతు వేదిక దగ్గర నూతనంగా ఏర్పాటు చేసిన నాబార్డు నిధులతో మార్కెట్ షెడ్ నిర్మాణం పూర్తయింది. నిరుపయోగ ఉన్న షెడ్డ ఉపయోగంలోకి రావడం వల్ల గ్రామ ప్రజలకు, మార్కెట్ విక్రయ దారులకు అనుకూలంగా



మారింది. శుక్రవారం రోజు మార్కెట్ గాంధీ చౌక్ నుండి నూతనంగా నిర్మించిన మార్కెట్ యార్డ్ వారాంతం సంతతొ పాటు డైలీ జరుపబడింది. పంచాయతీ కార్యదర్శి స్వయంగా వారాంతపు సంతను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి లక్ష్మి, గ్రామ పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9949189066



జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శనివారం,
22-06-2023
7

## ఆరోగ్యమే మహాభాగ్యం

### జిల్లా జడ్జ్ సునీత కంచాల




**టైమ్స్ అఫ్ వార్త - నిజామాబాద్ సిటీ**

అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా జిల్లా న్యాయ అధికార సేవా సంస్థ, నిజామాబాద్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా కోర్టు ఆవరణంలోని న్యాయ సేవ సంస్థ కాన్ఫరెన్స్ హాల్లో అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం నిత్యం యోగ సాధన ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని ఆమె అన్నారు. యోగ అనేది అతి పురాతనమైన వ్యాయామ ప్రక్రియను నిత్యజీవితంలో చిన్న చిన్న వ్యాయామం ఆసనాలు చేయడం ద్వారా మానసిక వికాసం తోడ్పడుతుందన్నారు. నిత్యం గుంజీలు తీయడం ద్వారా ఆరోగ్యవంతంగా ఉంటారని, ప్రతి ఒక్కరు నిత్యం యోగా పాటించి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కోరారు. అతిథిగా వచ్చేసిన బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జగన్ మోహన్ గౌడ్ మాట్లాడుతూ యోగ శరీరాన్ని ఏకం చేస్తుందని,బరువు లేపకుండా పరుగులు తీయకుండా యోగా వ్యాయామం చేయవచ్చని, యోగ ద్వారా ఆరోగ్యవంతమైన జీవితాన్ని మానసిక వ్యాసంతో జీవనం సాగించవచ్చని పేర్కొన్నారు.మారుతున్న ఆధునిక జీవనంలో యోగ నిత్యం చేయడం ద్వారా ఆరోగ్య మానసిక వికాసం చేకూరుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో యోగా గురువు రాజేందర్ యోగాసనాలు ప్రదర్శించారు. మెడిటేషన్ కౌన్సిలర్ జీవన్ రావు మెడిటేషన్ ప్రాముఖ్యతను గుంజీలు తీయడం వల్ల జరిగే ప్రయోజనాలను వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయమూర్తులు, న్యాయవాదులు, న్యాయ సేవా అధికారసంస్థ న్యాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రేమ పేరుతో మైనర్ బాలికను అపహరించి వివాహం చేసుకున్న నిందితుడికి జరిమానా జైలు శిక్ష

### నిందితుడికి ఫోక్సో చట్టం కింద 10 ఏళ్ల జైలు శిక్ష, 8వేల రూపాయల జరిమాన



**టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:**

ప్రేమ పేరుతో మైనర్ బాలికను మభ్యపెట్టి బాలికను అపహరించి బలవంతంగా వివాహం చేసుకున్న నిందితుడికి జైలు శిక్షతోపాటు జరిమానా విధించిన సంఘటన సరూర్నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.రాచకొండ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మనుసాని లక్ష్మణ్ (20) అనే వ్యక్తి ప్రైవేటు ఉద్యోగం చేస్తూ సరూర్నగర్ హుడా నగర్ లోని సాయి కృష్ణ నగర్ లో నివసిస్తున్నాడు.ఈ క్రమంలో ఒక మైనర్ బాలికను ప్రేమ పేరుతో మభ్యపెట్టి మాయమాటలతో నమ్మించి ఆపై ఆ బాలికను అపహరించి బలవంతంగా వివాహం చేసుకోవడం జరిగింది. సరూర్నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన ఈ కేసులో 366 ఐపిసి ఫోక్సో చట్టం సెక్షన్ 12 ఎస్ సి1056/2018 అత్యాచారం,అపహరణ క్రింద రంగారెడ్డి జిల్లా ఫాస్ట్ ట్రాక్ ప్రత్యేక న్యాయమూర్తి శుక్రవారం నిందితుడిని దోషిగా నిర్ధారించి పది సంవత్సరాల కఠిన కారాగార శిక్షతోపాటు 8 వేల రూపాయల జరిమానా విధించడం జరిగిందని, దీంతోపాటు బాధితురాలికి నష్టపరిహారంగా 2 లక్షల రూపాయలు అందించడం జరిగిందని రాచకొండ పోలీసులు తెలిపారు.

# ఖర్జూరపంట-లాభాలు ఇంట



### మెదక్ జిల్లా రామాయంపేట ఆదర్శ రైతు అన్నె సత్యనారాయణ సాగు

### ఖర్జూరం ఎంతో రుచి మార్కెట్ లో మంచి డిమా

### వినూత్న ఆలోచనతో వ్యవసాయం లో నూతన ఉత్తేజం

**టైమ్స్ ఆఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మణ్**

మెదక్ జిల్లా రామాయంపేట లో అన్నె సత్యనారాయణ అనే ఆదర్శ రైతు తనకున్న 14 ఎకరాల్లో, 13 ఎకరాల్లో ఖర్జూరం పంటను సాగు చేశారు. ఖర్జూరం పంట మొక్కలను ఇంగ్లాండ్ ,ఇరాన్, ఇరాక్ దేశాల నుంచి తీసుకొచ్చారు. తెలంగాణలో ఉన్న వాతావరణ పరిస్థితుల దృష్ట్యా "బరిహి" అనే రకం మొక్కలు అనుకూలంగా పెరుగుతాయని తీసుకొచ్చి



సాగు చేశారు. 13 ఎకరాల్లో ఖర్జూరం పంట కోసం దాదాపు పది కోట్ల వరకు పెట్టుబడిగా పెట్టారు. ఈ రకం మొక్కలు ఒక్కసారి నాటితే దాదాపు 80 సంవత్సరాల వరకు కాపు కాస్తాయని, ఈ ఖర్జూరం పంటను సేంద్రియ, జీవమృత పద్ధతుల్లో నాటడం వల్ల ఖర్జూరం ఎంతో రుచిగా ఉందని, మార్కెట్లో కూడా ఈ రకం ఖర్జూరం పంటకు చాలా డిమాండ్ ఉందన్నారు. ఈ ఖర్జూరం పంటకు ఎలాంటి రసాయనాలు మందులు లేకుండా పండించామని, ఈ ఖర్జూరం పంట వల్ల ఎకరానికి పెట్టుబడి పోను 10 లక్షల వరకు లాభం ఉంటుందని , ఈ పంటను ఈరోజు క్షేత్ర పర్యటన కోసం రాష్ట్రం నుండి దాదాపు 50 మంది రైతులు వచ్చారని ఈ పంట విధానాన్ని పరిశీలించారని అలాగే డెమో కూడా చూపించడం జరిగిందని, జనగామ జిల్లా రఘునాధపల్లి నుండి ఒక రైతు 5 ఎకరాల్లో సాగు చేస్తున్నాడని అతనికి కూడా అలాగే లాభాలు కలిసొస్తాయని అతడు కూడా ఈరోజు వచ్చాడని రైతు సత్యనారాయణ తెలిపారు. ఇలాంటి వినూత్న పంటలతో ఆదర్శంగా నిలుస్తున్న రైతును అధికారులు అభినందించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాస్త్రవేత్తలు డాక్టర్ శంబాజీ, డాక్టర్ శ్రీకాంత్, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి నర్సయ్య, రాజ్ ,నారాయణ, రచన, సంతోష్ ,రామకృష్ణ రైతులు అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇష్టానుసారంగా ఫీజులు పెంచుతున్న ప్రైవేట్ విద్యా సంస్థలు

**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**





జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలల యజమాన్యాలు ఇష్టానుసారంగా ఫీజులు పెంచుతున్నారని బీసీ యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రాయబారపు కిరణ్, బీసీ చెన్నూరు నియోజక యువజన ఇన్చార్జి బత్తుల సతీష్ లు ఆరోపించారు. శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం ప్రైవేటు పాఠశాలల యాజమన్యాలు ఇష్టానుసారంగా ఫీజులు పెంచుతున్నారని, పుస్తకాల, యూనిఫాంల పేరిట ఫీజులు వసూలు చేస్తూ, ప్రజల ధనాన్ని రక్తంలా తాగుతున్నారని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు స్పందించి, ప్రైవేటు పాఠశాల యజమాన్యాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా ప్రైవేటు పాఠశాల యాజమాన్యాలు ఫిట్నెస్ లేని బస్సులు నడపడం వల్ల ప్రతి సంవత్సరం ఎంతో మంది విద్యార్థులు ప్రమాదాలకు గురవుతున్నారని, ఇలాంటివి పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

## ఫీజుల నియంత్రణలో ప్రభుత్వ నిర్లక్ష్యం వహిస్తుంది

### స్కాలర్షిప్, రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలి...

### రాష్ట్ర అధ్యక్షులు జవారే రాహుల్..

**టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్**

ఫీజుల నియంత్రణలో ప్రభుత్వ నిర్లక్ష్యం స్పష్టంగా కన బడుతుందని ఏ.ఐ.ఎస్.బి.రాష్ట్ర అధ్యక్షులు జవారే రాహుల్ ఆరో పించారు.పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబ ర్స్మెంట్ ను వెంటనే విడుదల చేయాలని,ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థలలో అధిక ఫీజుల నియంత్రణ చేయాలని,కామన్ ఫీజ్ విధానం తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు. ఆల్ ఇండియా స్టూడెంట్ బ్లాక్ ఆధ్వర్యంలో శుక్రవారం బోధన్ పట్టణంలోని చైతన్య ఒకేషనల్ జూనియర్ కళాశాలలో ఏ.ఐ.ఎస్.బి నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు నాగరాజు విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఏ.ఐ.ఎస్.బి. తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు జవారే రాహుల్ విచ్చేసి మాట్లాడారు.నూతన విద్యాసంవత్సరం ప్రారంభమైన విద్యార్థుల సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. దాదాపు గత మూడు సంవత్సరాల నుండి విద్యార్థుల ఫీజు రియాంబర్స్మెంట్, స్కాలర్షిప్ లు పెండింగ్ లో ఉన్నాయని, దీంతో పేద,మధ్య తరగతి విద్యార్థులు అనేక ఇబ్బందులతో విద్యకు దూరమయ్యే పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. సాంఘిక సంక్షేమ వసతి గృహాలు చాలా చోట్ల అద్దె భవనాల్లో కొన సాగు తున్నాయని, దీనివల్ల సౌకర్యాలు కరువై విద్యార్థులు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు. తక్షణమే సంక్షేమ హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్య హక్కు చట్టం ప్రకారం ప్రైవేట్ పాఠశాలలో ఎలాంటి డొనేషన్ ఫీజు వసూలు చేయొద్దన్నారు. పాఠ్య పుస్తకాలు, బెల్టు, షూ విక్రయాలు చేపట్టకూడదని ప్రభుత్వం హెచ్చరించిన ఏ పాఠశాల యజమాన్యం పట్టించుకోకపోవడం పట్ల మండిపడ్డారు. ప్రైవేటు స్కూల్ బస్సులు ఫిట్నెస్ లేకుండా నడుస్తున్న ఆర్టీవో అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదని, ఇకనైనా ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో డివిజన్ అధ్యక్షులు రాజన్న, జిల్లా నాయకులు గంగా సింగ్, రాజన్న, శ్రీనివాస్, మహేందర్ పాల్గొన్నారు.

# గంగాజలంతో దేవతలకు అభిషేకాలు



### శివాలూగిన శివసత్తులు





**టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్**

మాక్లూర్ వీడిసి ఆధ్వర్యములో మాక్లూర్ లోని గ్రామ దేవతలకు గోదావరి గంగాజలముతో శుక్రవారం అభిషేకలు చేశారు. శివసత్తులు శివాలుగారు. పోతారాజుల విన్యాసాలు ఆకట్టుకు న్నాయి. ఈ సందర్భముగా గ్రామపెద్దలు వీడిసి శివాలచ్చినవారిని, గ్రామ ప్రజల సుఖ సంతోషాలా గురించి అడిగి తెలుసుకున్నారు. సకాలంలో వర్షాలు కురిసి, పాడి పంట అధికలాబాలతో తులతూగాలని, ప్రజలంత ఆరోగ్యాంగా యుండాలని దేవతలకు మొక్కులు మొక్కి కొబ్బరి కాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. గ్రామపెద్దలు మాట్లాడుతూ, ప్రతి సంవత్సవరం ఒకరోజు ముందుగానే భక్తులు గోదావరి నదికివెల్లి, అక్కడ రాత్రికి నిద్రించి, మరునాడు ఉదయం ఉపవాసదీక్షతో గంగజాలాన్ని తెచ్చి, గ్రామంలోని అన్ని దేవతలకు జాలాబిషేకం చేస్తామని తెలిపారు. కార్యక్రమములో వీడిసి, గ్రామ పెద్దలు, యువతి యువకులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఆ మాజీ సర్పంచ్ కు మందిరాల (గుడుల) నిధులు కూడా సరిపోవటా..!

### ఆ గ్రామ పంచాయతీలో అన్ని అవకతవకలే...

### పైపై ఆడిట్ చేసి చేతులు దులుపుకున్న అధికారులు...

### ప్రత్యేక టీం ద్వారా పూర్తిస్థాయి విచారణ చేపడితే

### బహిర్గతం కానున్న అసలు వాస్తవాలు..

**టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:**



ఆ మాజీ సర్పంచ్ పదవి బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి అవినీతికి పాల్పడుతూ ఐదేళ్లలో ఏకంగా గుడులు (మందిరాలను) సైతం వదల కుండా నిధులు కాజేసినా సంబంధిత అధికారులు చూసి చూడనట్లు వ్యవహ రించడం వెనుక అనేక అనుమానాలు వ్యక్త మవు తున్నాయి. దీనికి తోడు పేదలకు ఇల్లు నిర్మించేందుకు ప్రత్యే కంగా ప్రభుత్వం ప్రారంభించిన డబుల్ బెడ్ రూమ్ లలో సైతం భారీగా నిధులను గోల్ మాల్ చేసిన ఘనుడు ఈ మాజీ సర్పంచ్. స్థానిక అధికారులు సైతం ఆ మాజీ సర్పంచ్ కు సహకరించడంతో దర్జాగా ఐదేళ్లలో జేబులు నింపు కున్నారని ఆరోపణలు ఉన్నాయి. గ్రామ పంచాయతీ పరిధిలో ఐదేళ్లలో జరిగిన అభివృద్ధి నిధులపై సంబంధిత అధికారులు ఆడిట్ చేసినా ఫలితం శూన్యమేనని స్థానికులు సంబంధిత అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.2018-23 సంవత్సరంలలో ఐదేళ్లలో విచారణ చేపడితే గత ఐదేళ్లలో గ్రామపంచాయతీ పరిధిలో ఏం జరిగిందో ప్రత్యేక టీం ద్వారా ప్రత్యేక విచారణ చేపడితే అసలు వాస్తవాలు బహిర్గతం అవుతాయని, దీని వెనుక ఎవరెవరు ఉన్నారు తెలుస్తుందని స్థానికులు కోరుతున్నారు. మందిరాలు నిర్మించేందుకు దాతల నుంచి ఆర్థిక సాయం తీసుకుని, అనంతరం ప్రభుత్వం ద్వారా వచ్చిన నిధులను కాజేసినా సంబంధిత అధికారుల్లో చలనం లేకపోవడం పట్ల సర్వత్ర ఆగ్రహం వ్యక్తం అవుతుంది.అన్ని అవకతవకలే....?బాన్సువాడ నియోజకవర్గం కో టగిరి మండలంలోని ఎత్తోండ గ్రామ పంచాయతీ పరిధిలో గత ఐదేళ్లలో అన్ని అవకతవకలే ఉన్నాయి.మౌలిక సదుపాయాల నిధులు మింగేసిన వైనం ఆఖరకు ప్రజల సౌకర్యం కోసం నిర్మించే మౌలిక సదుపాయాల నిధులను సైతం మింగేసిన మాజీ సర్పంచ్ పై కఠిన చర్యలు తీసుకోవాలని,ఆ నిధులను దుర్వినియోగం చేసిన మాజీ సర్పంచ్ తో పాటు సహకరించిన అధికారులపై కూడా కఠిన చర్యలు చేపట్టి, నిధుల రికవరీ చేసి గ్రామ అభివృద్ధి కి కేటాయించాలని స్థానికులు కోరుతున్నారు.మాజీ సర్పంచ్ తో పాటు,సంబంధిత అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.గ్రామ పంచాయతీ కార్యదర్శి ఉమాకాంత్ వివరణ :ఈ విషయమై కార్యదర్శిని వివరణ కోరగా, బిల్లులకు నాకు ఎలాంటి సంబంధం లేదని కార్యదర్శి వివరించారు.

## నేర చట్టాల అమలును వాయిదా వేయండి: మమతా బెనర్జీ

**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :**



హడావుడిగా ఆమోదించిన మూడు నేర చట్టాల అమలును వాయిదా వేయాలని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ శుక్రవారం ప్రధాని నరేంద్ర మోడీకి విజ్ఞప్తి చేశారు. జులై 1వ తేదీ నుంచి అమలులోకి రాట్నూడు నేర చట్టాలను వాయిదా వేయాలని ఆమె ప్రధానికి రాసిన ఒక లేఖలో కోరారు. ఈ చట్టాలపై పార్లమెంట్లో మళ్లీ తాజాగా సమీక్షించాలని ఆమె కోరారు. భారతీయ న్యాయ సంహిత(బిఎన్ఎస్), భారతీయ సాక్ష అధినియం(బిఎస్ఎస్ఎ), భారతీయ నాగరిక్ సురక్షా సంహిత పేరిట ఆమోదించిన మూడు నేర చట్టాల అమలు పట్ల ఆమె తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ చట్టాలను పరిశీలించిన పార్లమెంటరీ స్థాయీ సంఘం సభ్యుడైన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పి చిదంబరంను గురువారం కలుసుకున్న మమతా బెనర్జీ ఈ చట్టాలపై చర్చించినట్లు టిఎంసి వర్గాలు తెలిపాయి. ఈ నేర బిల్లులపై రూపొందించిన నివేదికలపై చిదంబరంతోపాటు టిఎంసి ఎంపీ డెరెక్ ఓబ్రియన్, డిఎంకె ఎంపి ఎన్ఆర్ ఎలంగో తమ అభ్యంతరాలను లిఖితపూర్వకంగా తెలిపారు. పార్లమెంట్ నుంచి 146 మంది ఎంపీలను సస్పెండ్ చేసిన సమయంలో ఈ మూడు నేర చట్టాలను ఆమోదించారని ప్రధానికి రాసిన లేఖలో మమత పేర్కొన్నారు. ఏకపక్షంగా ఎటువంటి చర్చ లేకుండా ఈ బిల్లులను మీ ప్రభుత్వం ఆమోదించిందని ఆమె పేర్కొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS

టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక

శనివారం,
22-06-2023



## తెలంగాణ జాతిపితకు ఘనంగా నివాళులర్పించిన కార్పొరేటర్ పసునూరి బిక్షపతి



**టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:**

మహేశ్వరం నియోజకవర్గం విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ మను మయ సంఘం అధ్యక్షులు రాయపల్లి కృష్ణమాచారి ఆధ్వర్యంలో బాలాపూర్ చౌరస్తాలో విశ్వబ్రాహ్మణ ముద్దుబిడ్డ తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య ప్రొఫెసర్ జయశంకర్ సార్ వర్ధంతి సంద ర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించిన మీర్పేట్ పసునూరి బిక్షపతి. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం నిరంతరం శ్రమించిన నాయకులు తెలంగాణ రాష్ట్రము ఏర్పడితే నే బడుగు బలహీనవర్గాలకు న్యాయం జరుగుతుందని భావించి ఎన్నో ఉద్యమాలను ముందు ఉండి నడిపిన గొప్ప వ్యక్తి జయశంకర్ సార్ అని ఆయన వర్ధంతి జయంతిలను ప్రభుత్వం అధికారంగా నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. కార్యక్రమంలో అందోజు దయానంద చారి. బొల్లోజు శ్రీనివాస్ చారి. దంతోజు ప్రభాకర్ చారి, ఫిరంగి స్వర్ణ చారి. మురుపోజు శివకుమార్ చారి. కలకొండ శ్రీనివాస్ చారి. వలబోజు బ్రహ్మచారి. శ్రీరామోజు భాస్కర్ చారి. గన్నోజు శేకరాచారి. పర్వతగిరి ఉపేంద్ర చారి. మోహనా చారి. విశ్వబ్రాహ్మణ నాయకులు పాల్గొన్నారు..

# ఎంఎల్ఏ పోచారం ఇంటి వద్ద ఉద్రిక్తతత

**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :**



ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి ఇంటిని ముట్టడించిన బిఆర్ఎస్ నాయకులను బంజారాహిల్స్ పోలీసులు అరెస్టు చేశారు. బిఆర్ఎస్ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస రెడ్డి పార్టీ మారనున్నట్లు తెలియడంతో బిఆర్ఎస్ నాయకులు బాల్క సుమన్ ఆధ్వర్యంలో 12మంది నాయకులు ఆయన ఇంటిని ముట్టడించేందుకు శుక్రవారం వెళ్లారు. అదే సమయంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస రెడ్డి ఆయన కుమారుడిని పార్టీలోకి ఆహ్వానించేందుకు వెళ్లారు. అదే సమయంలో బిఆర్ఎస్ నాయకులు పోచారం ఇంటిలోకి దూసుకుని వెళ్లారు. దీంతో ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస రెడ్డి ఇంటి వద్ద ఉద్రిక్తత చోటుచేసుకుంది. పోచారం ఇంటి వద్ద అరెస్టు చేసి బిఆర్ఎస్ నాయకులు బాల్క సుమన్, మన్నె గోవర్ధన్ రెడ్డి, వాసుదేవారెడ్డి, గెల్లు శ్రీనివాస్ యాదవ్, ఆంజనేయ గౌడ్, క్యారి స్వామి యాదవ్, తుంగా బాలు, డి. రాజు, జంగయ్య, వరికుప్పల వాసు, చత్తారి దశరథ్, దూదిమెట్ల బాలరాజు యాదవ్‌పై కేసు నమోదు చేశారు. నాయకులను వైద్య పరీక్షల కోసం ఉస్మానియా అస్పత్రికి తరలించారు. అనంతరం వారిని పోలీసులు కోర్టులో హాజరు పరిచారు.

### పోలీసులపై సిఎం ఆగ్రహం

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి ఇంట్లో ఉండగానే బిఆర్ఎస్ నాయకులు ఇంట్లోకి చొచ్చుకుని వెళ్లారు. దీంతో భద్రతా వైఫల్యంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పోలీసులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సమయంలో పోలీసుల భద్రత చర్యలు వైఫల్యం చేందడంపై సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయంపై వెస్ట్ జోన్ డిసిపి విజయ్ కుమార్ పోచారం ఇంటికెళ్లి విచారణ చేపట్టారు. బాల్క సుమన్ సహా బీఆర్ఎస్ నేతలు చొరబడిన తీరును అడిగి తెలుసుకున్నారు. ఆ నేతలపై తగిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. అలాగే పోచారం నివాసానికి సిఎం సెక్యూరిటీ ఆఫీసర్ వెళ్లి విచారణ చేశారు.

## ప్రతి ఒక్కరు యోగ చేయాలి



**టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్**

ప్రతి ఒక్కరు యోగా చేయాలని పెద్ద మల్లారెడ్డి గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఎన్ సి సి అధికారి అనిల్ కుమార్ అన్నారు. అంతర్జాతీయ యోగా బ్రహ్మోత్సవాని పురస్కరించుకొని పాఠశాల మైదానంలో విద్యార్థులతో ఆసనాలు వేయించారు. యోగ వల్ల సంపూర్ణ ఆరోగ్యంతో పాటు మనశ్శాంతి దొరుకుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి లక్ష్మి, ఎంపీటీసీ సభ్యుడు కోడూరు సాయ గౌడ్ , కరాటే మాస్టర్ , ఎన్ సిసి అధికారి అనిల్ కుమార్, విద్యార్థు లు పాల్గొన్నారు.

## వెంటపడి వేధించి యువతిని చేశాడు

ప్రపంచం అంతా నిండా మహామోసం అయిపోతా ఉంది. ఉత్తరప్రదేశ్‌లోని ముజఫర్‌నగర్‌లో 20 ఏళ్ల యువకుడిని యువతిని చేసేశారు. తనకు తెలియకుండానే , తన సమ్మతి లేకుండానే స్థానిక ఆసుపత్రిలో లింగ మార్పిడి ఆపరేషన్ చేశారని, ఇప్పుడు తాను ఆడదాన్ని అయిపొయ్యానని ఈ మాజీ యువకుడు వాపోతున్నాడు. తనకు తెలియకుండా తనకు జరిగిన ఘోరమైన ఒళ్లు జలదరించే ఈ విషయంపై పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. తనను ఎప్పుడూ ఓమ్ ప్రకాశ్ అనే వ్యక్తి గేలిచేస్తూ ఉండేవాడని, ఈ వ్యక్తే తన జీవితంలో నిప్పులు పోశాడని ఈ బాధిత జీవి పోలీసులకు తెలిపారు. ఈ నెల 3న ఓమ్ ప్రకాశ్ తనకు మాయమాటలు చెప్పి ఆసుపత్రికి తీసుకువెళ్లాడని, తరువాత తనకు మత్తుమందు ఇప్పించి సెక్స్‌మార్పిడి ఆపరేషన్ చేయించాడని ఈ వ్యక్తి ఆరోపించారు. మరుసటి రోజు తనకు జరిగిన లోపాతిలోపం గురించి తెలిసివచ్చిందన్నారు. తాను ఇప్పుడు ఆడపిల్లను అయ్యానని , లక్నోకు తీసుకువెళ్లి పెళ్లి చేసుకుంటానని ఓమ్ ప్రకాశ్ వెంటపడుతున్నాడని , లేకపోతే తండ్రిని చంపేస్తానని బెదిరించాడని ఇప్పుడు యువతి అయిన యువకుడు తెలిపింది.

## సైబర్ నేరాలపై అవగాహన

### నాగారం సీఐ రఘువీర్ రెడ్డి



**టైమ్స్ ఆఫ్ వార్త, నాగారం**

యువత చెడు వ్యసనాల బారిన పడొద్దు.. మెసేజ్ లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దని అదనపుఎస్పీ మేక నాగేశ్వరరావు ఆదేశాల మేరకు నాగారం సీఐ రఘువీర్ రెడ్డి వర్ధమానుకోట గ్రామంలో పోలీసు కళాబృందం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. మహిళల, విద్యార్థుల రక్షణ, చట్టాలు, విద్యా విధానాలు, సమస్యలను అధిగమించడం, సోషల్ మీడియా, ఇంటర్నెట్ సద్వినియోగం లాంటి అంశాలపై విద్యార్థులు ఒత్తిడి అధిగమించి లక్ష్యాలను చేరుకోవాలని పోలీస్ కళాబృందం సభ్యులు పాటల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. నాగారం పోలీస్ స్టేషన్ ఎస్ఐ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా అదనపు ఎస్పి మేక నాగేశ్వరరావు ఆధ్వర్యంలో మహిళల రక్షణపై పటిష్టంగా పని చేస్తున్నామని, గ్రామాల్లో ఎలాంటి సమస్యలు వచ్చినా శాంతి భద్రతలకు ఆటంకం కలిగించకుండా పరిష్కారం చేసుకోవాలని చట్టాలను చేతుల్లోకి తీసుకోకుండా వాటిని గౌరవించి పోలీస్ వారికి తెలియపరచాలన్నారు. ఇంటర్నెట్ ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. సోషల్ మీడియాలో ఎవరినైనా ఉద్దేశించి అభ్యంతరకరమైన పోస్టులు పెట్టవొద్దని సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురి కావద్దని వ్యక్తిగత వివరాలు, బ్యాంక్ ఖాతా, ఏటీఎం కార్డ్ వివరాలు, పిన్ వివరాలు ఇతరులకు తెలపవద్దన్నారు. యువత చెడు వ్యసనాల బారిన పడొద్దు అని తెలిపారు. మెసేజ్ లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దని కోరారు. సైబర్ మోసాలపై 1930 టోల్ ఫ్రీ నంబర్ కు ఫిర్యాదు చేయాలన్నారు. పోలీసు కళాబృందం వారు సాంస్కృతిక, జానపద కార్యక్రమాలతో సామాజిక అంశాలపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం నందు పోలీస్ సిబ్బంది ఏఎస్ఐ వెంకటరాములు, కానిస్టేబుల్ యల్లయ్య గౌడ్, హెూమ్ గార్డు లింగయ్య, వీరు నాయక్ కళాబృందం ఇంచార్జ్ యల్లయ్య, గోపి, క్రిష్ణ,చారి,గురులింగం గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## యథావిధిగా వేలం

(మొదటి పేజీ తరువాయి)..



దేశంలో కోల్ సెక్టార్ స్వయం సమృద్ధి సాధించాలనీ, ఆ దిశగా తమ విధాన నిర్ణయాలు ఉంటాయ న్నారు. వేలం పాటల ద్వారా సింగరేణిని నష్టాల్లోకి నెట్టే పనులు కేంద్ర ప్రభుత్వం చేయబోదనీ, కచ్చితంగా సానుకూల నిర్ణయాలు తీసుకుంటామని చెప్పారు. కోల్ ఇండియాను గాడిన పెట్టాల్సిన అవసరం ఉందనీ, నష్టాల్ని లాభాలుగా మార్చేలా చర్యలు తీసుకుంటామన్నారు. వాణిజ్య బొగ్గు గనుల వేలం ద్వారా రాష్ట్రాలకే అధికాదాయం వస్తుందనీ, ఫలితంగా ఆయా రాష్ట్రాలు అభివృద్ధి పథంలో పయనించగలుగుతాయని అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, విద్యుత్‌శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ సింగరేణి వంటి ప్రభుత్వ సంస్థలకు కేంద్రం కొత్తగా తెచ్చిన చట్టంలోని 17(ఏ) ప్రకారం రిజర్వేషన్ ప్రక్రియ ద్వారా బొగ్గు బ్లాకులు కేటాయించే అవకాశం ఉన్నా, దాన్ని పక్కనపెట్టి వేలం పాట ద్వారా ప్రయివేటు వారికి అవకాశం కల్పించడం సరికాదన్నారు. సింగరేణి సంస్థ ఇప్పుడు 39 బొగ్గు గనులతో నడుస్తున్నా, కొత్త గనుల కేటాయింపు లేకపోతే మనుగడే ప్రశ్నార్థకమవుతందన్నారు. వచ్చే ఐదేండ్లలో 8 భూగర్భ గనులు, మూడు ఓపెన్ కాస్ట్ గనులు మూతపడబోతున్నాయనీ, 2032 సంవత్సరం నాటికి మరో ఐదు భూగర్భగనులు, ఆరు ఓపెన్ కాస్ట్ గనులు, 2037-38 నాటికి మరో 5 గనులు మూతపడుతున్నాయని వివరించారు. సింగరేణి కేవలం కంపెనీ మాత్రమే కాదనీ, అది ఉద్యోగ, ఉపాధి కల్పనా కేంద్రమని చెప్పారు. సింగరేణి సంస్థకు గోదావరి పరీవాహక ప్రాంతంలోని ఇంకా మిగిలి ఉన్న 14 వేల లక్షల (మిలియన్లు) టన్నుల బొగ్గును తీసేందుకు వీలుగా చట్ట ప్రకారం రిజర్వేషన్ కోటాలో బ్లాకులు కేటాయించాలని కోరారు. దీనిపై అఖిలపక్షంతో ప్రధాని వద్దకు వస్తామనీ, రాష్ట్రానికి నష్టం కలగకుండా కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి చొరవ తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో త్వరలో ప్రారంభం కానున్న 4వేల మెగావాట్ల యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్, ఎన్‌టీపీసీ నాలుగు వేల మెగావాట్ల ప్లాంట్, సింగరేణి నిర్మిస్తున్న మరో 800 వందల మెగావాట్ల ప్లాంట్లకు దాదాపు 24 మిలియన్ టన్నుల బొగ్గు అవసరం అవుతుందని తెలిపారు. అందువల్ల సింగరేణికి కొత్త గనులు కేటాయించాలని కోరారు. గతంలో నిర్వహించిన వేలంపాట ద్వారా సత్తుపల్లి బ్లాక్-3, కోయగూడెం బ్లాకు-3 లను పొందిన ప్రయివేటు కంపెనీలు ఇప్పటివరకు అక్కడ బొగ్గు తవ్వకాలు ప్రారంభించలేదనీ, అందువల్ల చట్ట ప్రకారం ఆ కేటాయింపులు రద్దుచేసి, వాటిని సింగరేణికి కేటాయించాలని కోరారు. వాటితో పాటు శ్రావణపల్లి బ్లాకు, పీకే ఓసీ డిప్ సైడ్ బ్లాక్‌లు ఉన్నాయనీ, వాటిలో ఇప్పటికే సర్వే పూర్తయ్యిందనీ, ఈ బ్లాకుల పక్కనే సింగరేణి పాత గనులు నడుస్తున్నాయని చెప్పారు. వీటిని కూడా ఆ సంస్థకు కేటాయిస్తే ఎక్కువ ఖర్చు, కష్టం లేకుండా అందుబాటులో ఉన్న ఇన్ఫ్రాస్ట్రక్చర్‌తో సింగరేణి వెంటనే బొగ్గు ఉత్పత్తిని ప్రారంభించే అవకాశం ఉందని తెలిపారు. అయితే ఈ బ్లాకుల్ని వేలంద్వారా విక్రయించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. సింగరేణి వంటి ప్రభుత్వ సంస్థకు ప్రభుత్వాలే సహకరించకపోవడం పట్ల విచారం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కేంద్ర బొగ్గు గనుల శాఖ సహాయమంత్రి సతీష్‌చంద్ర దూబే, ఆ శాఖ కార్యదర్శి అమృత్‌లాల్ మీనా, అదనపు కార్యదర్శి ఎమ్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు. ఆన్‌లైన్‌లో టెండర్ల ప్రక్రియ ప్రారంభమైనట్టు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ప్రకటించారు.

# ఐటిఐఆర్ రద్దు చేసింది మోడీ సర్కారే: జగ్గారెడ్డి

**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :**



గతంలో ఐటీఐఆర్‌ను కాంగ్రెస్ ఆధ్వర్యంలోని యూపిఏ ప్రభుత్వం మంజూరు చేసిందని, ఆ తర్వాత వచ్చిన మోడీ సర్కార్ రద్దు చేసిందని టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఆరోపించారు. రద్దు చేసిన ఐటీఐఆర్‌ని తెప్పించాల్సిన బాధ్యత కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లదేనని స్పష్టం చేశారు. గాంధీ భవన్‌లో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఐటీఐఆర్ కోసం ఆ నాడు యూపీఏ ప్రభుత్వం అన్ని పర్మిషన్లు ఇచ్చిందని తెలిపారు. ఎన్డీయే ప్రభుత్వం వచ్చాక రద్దు చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఐటీఐఆర్ వస్తే ఈ పదేండ్లలో 15 లక్షల మందికి ఉపాధి అవకాశాలు వచ్చేవని అన్నారు. రెచ్చగొట్టే ప్రసంగాలు చేసి యువతను ఆకర్షించేందుకు బీజేపీ నాయకులు ప్రయత్నం చేస్తున్నారు తప్ప తెలంగాణ నుండి కేంద్ర మంత్రులుగా ఉన్న బీజేపీ నేతలు ఏనాడు ఐటీఐఆర్ పై చర్చ చేయలేదని విమర్శించారు. ఎప్పుడు చూసినా గుళ్లు, గోపురాల చుట్టూ తిరుగుతున్నారు తప్ప చేసేది ఏమీలేదని ఎద్దేవా చేశారు. హైదరాబాద్ సేఫ్ జోన్ ప్రాంతం అని అప్పుడు సోనియాగాంధీ, మన్మోహన్ సింగ్ ఐటీఐఆర్ ఇచ్చారని గుర్తు చేశారు. ఈ పదేళ్ల సమయాన్ని కిషన్ రెడ్డి, దత్తాత్రేయలు వృధా చేశారని అన్నారు. తెలంగాణలో ఉన్న 4 కోట్ల మందిలో 50 లక్షల మందికి వెసులు బాటు కలిగేదని అన్నారు. కుల వృత్తుల వాళ్ళకి కూడా ఉపాధి దొరికేదని తెలిపారు. తెలంగాణ యువతకు ఉద్యోగాలు ఇవ్వాలని తమ యూపిఏ ప్రభుత్వం ఐటిఐఆర్‌ను మంజూరు చేసిందని, కానీ ఇన్నాళ్లు అధికారంలో ఉన్న బీజేపీ మంత్రులు కనీసం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్డీయే సర్కార్ ఐటీఐఆర్ రద్దు చేస్తే చర్చ లేకుండా పోయిందని అన్నారు. జెండాలు పట్టుకుని జై శ్రీరామ్ అంటారు కానీ బతకడానికి అక్కరకు వచ్చే ఐటిఐఆర్ గురించి మాత్రం పట్టించుకోలేదని తెలిపారు. కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, సంజయ్‌లు తక్షణమే ఐటీఐఆర్‌ను మంజూరు చేయించాలని డిమాండ్ చేశారు. బండి సంజయ్ హైదరాబాద్ గడ్డ మీద అడుగుపెట్టగానే ఐటీఐఆర్ తెస్తానని అని ఉంటే బాగుండేదని, భాగ్యలక్ష్మి అమ్మవారిని బంగారు దేవాలయం చేస్తా అన్నారని అన్నారు. ఆకలితో ఉన్న వాళ్లకు అన్నం పెట్టాలి తప్ప సెంటిమెంట్ తో రెచ్చగొట్టడం మానుకోవాలని తెలిపారు. ఐటిఐఆర్ తెచ్చే వరకు కేంద్ర మంత్రులకు గుర్తు చేస్తూనే ఉంటానని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీలో ఇతర పార్టీల నుంచి చేరికల అంశం ముఖ్యమంత్రి పరిధిలోనిదని చెబుతూ తన పరిధికి మించి స్పందించనని, రాహుల్ గాంధీకి ఇచ్చిన మాట తప్పనని జగ్గారెడ్డి స్పష్టం చేశారు.

## ఏకకాలంలో రూ.2 లక్షల రుణమాఫీ

(మొదటి పేజీ తరువాయి)..



ప్రకటించారని గుర్తు చేశారు. ఇప్పుడు ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటున్నామన్నారు. గత ప్రభుత్వం 2014లో రూ.16 వేల కోట్లు, 2018లో రూ.12 వేల కోట్లు మొత్తంగా పదేండ్లలో రెండు దఫాలుగా రూ.28 వేల కోట్లు రుణమాఫీ చేసిందని చెప్పారు. తమ ప్రభుత్వం మాత్రం ఏకకాలంలో రూ.31 వేల కోట్లను మాఫీ చేయబోతున్నదని వివరించారు. గత సర్కార్ చివరిసారిగా రైతు రుణమాఫీకి కటాఫ్ తేదీగా 2018 డిసెంబర్ 11ను తీసుకున్నారనీ, అందుకే తాము 2018 డిసెంబర్ 12 నుంచి 2023 డిసెంబర్ 9 వరకు ఐదేండ్లలో తీసుకున్న రుణాలను మాఫీ చేయాలని నిర్ణయించామని వెల్లడించారు. విలేకర్ల సమావేశంలో సమాచార, పౌరసంబంధాల శాఖ మత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డితో పాటు మంత్రివర్గ సహచరులందరు పాల్గొన్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948189066